మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..
ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో IB (ఇంటర్నేషనల్ బాకాలారియేట్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ SCERT (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైయినింగ్) ల మధ్య నేడు ఒప్పందం..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
31-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 361, పేజీలు : 10+4 వెల : 6.50

మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..
ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..
దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా IBని మన పాఠశాల విద్యాశాఖ SCERTలో భాగంగా చేస్తూ ప్రభుత్వ బడుల్లో IB విద్యా విధానం.. జూన్, 2025 నుండి ఒకటవ తరగతితో ప్రారంభించి క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుకుంటూ పోతూ 2037 నాటికి 12వ తరగతి వరకు IBలో విద్యా బోధన.. IB, రాష్ట్రబోర్డుల జాయింట్ సర్టిఫికేషన్..

కేవలం శ్రీమంతుల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉన్న ఇంగ్లీష్ మీడియంలో బోధన, ప్రీ లోడెడ్ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు, ఐఎఫ్‌పీలతో కూడిన డిజిటల్ క్లాస్ రూమ్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లు, కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ఆధునిక మౌలిక సౌకర్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంచే టోఫెల్ వంటి పరీక్షలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చి..

నేడు ధనిక, పేద విద్యార్థుల మధ్య ఉన్న విద్యాంతరాలను రూపుమాపేలా అంతర్జాతీయ విద్యాబోధన IBని సైతం ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్న జగనన్న ప్రభుత్వం..

మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..

# ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో IB (ఇంటర్నేషనల్ బకలారియేట్), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ SCERT (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) ల మధ్య నేడు ఒప్పందం..



## క్రమ పద్ధతిలో IB బోధన వైపు..

దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా IBని మన పాఠశాల విద్యాశాఖ SCERTలో భాగంగా చేస్తూ ప్రభుత్వ బడుల్లో IB విద్యా విధానం.. 2024-25 లో టీచర్ల సామర్థ్యం, నైపుణ్యం పెంచేలా శిక్షణ..!
జూన్, 2025 నుండి ఒకటవ తరగతికి IB లో విద్యాబోధన..
జూన్ 2026 నుండి రెండో తరగతికి IB లో విద్యాబోధన..
ఇలా క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుకుంటూ పోతూ
2035 నాటికి 10వ తరగతికి, 2037 నాటికి 12వ తరగతికి IB, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్..




శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖామాత్యులు

మరిన్ని వివరాలకు త్రిప్పి చూడండి..

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో 31 జనవరి, 2024 నాడు సాయంత్రం 4 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీస్ లో " రాష్ట్ర ప్రభుత్వ SCERT, అంతర్జాతీయ విద్యా బోర్డు IB మధ్య ఒప్పందం". ఈ కార్యక్రమాన్ని అన్ని ముఖ్య ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మన ప్రభుత్వ విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా, నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు..

# ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వ SCERTలో అంతర్జాతీయ విద్యాబోర్డు IB భాగస్వామ్యం..




## మన విద్యార్థులను IB విధానానికి సన్నద్ధులను చేస్తూ.. గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే ప్రక్రియకు 2019 నుండే శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం.. దీనిలో భాగంగా ఇప్పటికే..


1. ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన - సీబీఎస్ఈ మొదలు IB దాకా ప్రయాణం.. మూడో తరగతి నుండి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్..
2. 9 వస్తువులతో కూడిన జగనన్న విద్యా కానుక కిట్‌లో భాగంగా బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ.. విద్యార్థులకు సులభంగా ఇంగ్లీష్ పాఠాలు అర్థమయ్యేలా..
3. 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత బైజూస్ కంటెంట్..
4. 8వ తరగతి విద్యార్థులకు, బోధించే టీచర్లకు బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్ లు..
5. నాడు-నేడు ద్వారా IBకి అనుగుణంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన..
6. 6వ తరగతి ఆపైన ప్రతి తరగతిలోను డిజిటల్ బోధన.. ఇందుకోసం 6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఉండేలా 62వేల ఐఎఫ్‌పీలు.. ఆధునిక డిజిటల్ విద్యాబోధనకు ఊతమిస్తూ..
7. 1 నుండి 5వ తరగతి వరకు ప్రతి స్కూల్ లో ఉండేలా 45,000 స్మార్ట్ టీవీలు.. ఇంగ్లీష్ ల్యాబ్‌లకు ఊతమిస్తూ..
8. TOEFL: ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో 3వ తరగతి నుండి TOEFL ను ఒక సబ్జెక్ట్‌గా ప్రవేశపెట్టి, తర్ఫీదు ఇస్తూ, TOEFL జూనియర్, ఇంటర్‌లో TOEFL సీనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఈటీఎస్ తో ఒప్పందం..
9. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద తదితర విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఉన్నతికి ఊతం..
10. ఈ 56 నెలల్లో రూ.73,417 కోట్ల వ్యయంతో విద్యారంగంలో సంస్కరణలు..
11. నేడు IBతో ఒప్పందం..
12. 2024-25 విద్యా సంవత్సరంలో 'IB' పై అవగాహన, నైపుణ్యం, సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, SCERT, DIET సిబ్బంది, SSC, ఇంటర్మీడియట్ బోర్డుల సిబ్బందికి శిక్షణ అందించి IB సర్టిఫికెట్లు అందజేత.. ఈ విధంగా IB శిక్షణ పొందిన టీచర్లు ప్రతిష్టాత్మక "IB గ్లోబల్ టీచర్ నెట్‌వర్క్" లో భాగం..



జగనన్న విద్యాకానుక కిట్ తో బడికెళ్తున్న విద్యార్థులు



ఐఎఫ్‌పీలు





ప్రీలోడెడ్ బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లు

## IB విద్యాబోధన ప్రత్యేకతలు..

- ప్రపంచంలోనే అత్యుత్తమ బోధనా పద్ధతి..
- బట్టీ చదువులకు స్వస్తి చెబుతూ థియరీతో పాటు ప్రాక్టికల్ అప్లికేషన్ పద్ధతిలో విద్యా బోధన..
- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు ప్రోత్సాహం
- ప్రస్తుత, భావి తరాల అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపకల్పన, బోధనా విధానం, మూల్యాంకనం..
- క్లాస్ రూమ్ బోధనతో పాటు నైపుణ్యాలు (స్కిల్స్), ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, ప్రాక్టికల్స్ కు సమ ప్రాధాన్యత..
- ఇంటర్ డిసిప్లీనరీ కాన్సెప్ట్.. (నిజ జీవిత అంశాలు వివిధ సబ్జెక్టుల దృష్టికోణంలో అధ్యయనం చేయుట)..

- IB విధానంలో విద్యనభ్యసించిన వారికి ఇతరులతో పోలిస్తే ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల్లో ప్రవేశం దొరకడం మూడు రెట్లు అధికం..
- IB విధానంలో విద్యనభ్యసించిన వారికి ప్రపంచస్థాయి ఉద్యోగ అవకాశాలు..





బైలింగువల్ టెక్స్ట్ బుక్స్





టోఫెల్ సర్టిఫికెట్

ఐక్యరాజ్యసమితిలో మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు..







నాడు-నేడు తో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేళ్ల జైలు 5
స్విమ్మింగ్‌పూల్‌లో పడి విద్యార్థి మృతి 9

తాడేపల్లిగూడెం
fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

31-1-2024 బుధవారం సంపుటి: 29 సంచిక: 361 పేజీలు: 10+4 వెల: 6.50



## మనిషి మెదడులో చిప్ అమర్చాం: ఎలన్ మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 30:** మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చే ప్రయోగాల్లో మరో ముందడుగు పడింది. సోమవారం తొలిసారి ఓ వ్యక్తికి విజయవంతంగా చిప్‌ను అమర్చామని న్యూరాలింక్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ వెల్లడించారు. అతనిప్పుడు వేగంగా కోలుకుంటున్నట్లు తెలిపారు. ఆరంభ ఫలితాల్లో స్పష్టమైన 'న్యూరాన్ స్పైక్ డిటెక్షన్'ను గుర్తించినట్లు పేర్కొన్నారు. కంప్యూటర్‌తో మానవ మెదడు నేరుగా సమన్వయం చేసుకొనే 'బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్' (బిసిఐ) ప్రయోగాలకు అమెరికా 'ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డిఏ)' గత యేడాది మేలో ఆమోదం తెలిపింది. న్యూరాలింక్ చిప్‌ను ఇప్పటికే పందులు, కోతుల్లో విజయవంతంగా పరీక్షించారు. ఈ సాధనం అత్యంత సురక్షితమైనదని, విశ్వసనీయమైందని వెల్లడైనట్లు ఆ సంస్థ నిపుణులు చెప్పారు. దీని సాయంతో ఒక కోతి 'పాంగ్' వీడియో గేమ్‌ను ఆడింది. న్యూరాలింక్ బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌లో 8 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన ఎన్1 అనే చిప్ ఉంటుంది. దానికి సన్నటి ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వెంట్రుకతో పోలిస్తే వాటి మందం 20వ వంతు మాత్రమే. పుర్రెలో చిన్న భాగాన్ని తొలగించి అక్కడ ఎన్1 సాధనాన్ని అమరుస్తారు. ఈ చిప్‌నకు ఉండే సన్నటి ఎలక్ట్రోడ్లను మెదడులోకి చొప్పిస్తారు. ఒక చిప్‌లో మూడువేలకుపైగా ఎలక్ట్రోడర్లు ఉంటాయి. వాటిని మెదడులోని ముఖ్యమైన భాగాలకు చేరువగా ప్రవేశపెడతారు. అవి సుతిమెత్తగా ఎటుపడితే అటు వంగేలా ఉంటాయి.

# పెట్టుబడులే లక్ష్యంగా ప్రాజెక్టులు



- ఆమోదించిన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు
- ఇంధన రంగంలో రూ. 22,302 కోట్ల పెట్టుబడులు, 5,300 మందికి ఉద్యోగావకాశాలు
- పలుచోట్ల సోలార్ ప్రాజెక్టులు: సిఎం జగన్

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో విస్తారంగా పెట్టుబడులే లక్ష్యంగా పలు ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు. ఇందుకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపిందని వివరించారు.రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ప్రభుత్వం ముందుకు తీసుకుని వెళ్తుందన్నారు.స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదంతో ఇంధనరంగంలో రూ.22,302 కోట్లు పెట్టుబడులు, ప్రత్యక్షంగా 5300 మంది ఉద్యోగ అవకాశాలు దక్కనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ అధ్యక్షతన ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశంమైన స్టేట్ ఇన్వెస్టె మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె, రాప్తాడుల్లో 1050 మెగావాట్లు అనంతపురం జిల్లాలో డీ.హీరాహాల్, బొమ్మన హాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయనుంది.ఈప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి. నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల ,కర్నూలు జిల్లా ప్యాపిలిమండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడుతూ, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాట్లు చేయనున్న సోలార్ ప్రాజెక్టును అగ్యాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు రూ.4వేలు కోట్లు ఖర్చు అవుతుంది. 1000మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చేస్తుంది.రూ.1350కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రం శక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లుతో 600ల మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది. దీనివలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఉపముఖ్యమంత్రి (పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాల నాయుడు ఆర్థిక ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, విద్యుత్, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశ్రమలు, ఐటీ, పెట్టు బడుల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కెవిజయానంద్, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ పర్యాటకశాఖ, స్పెషల్ సిఎస్ కె ప్రవీణ్ కుమార్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎస్ యువరాజ్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్యకార్యదర్శి (హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్) కె.సునీత, రవాణాశాఖ కార్యదర్శి ప్రధ్యుమ్న పరిశ్రమల కమిషనర్ సీహెచ్ రాజశేశ్వర్ రెడ్డి ఎస్ఆర్ఇ డిసిఎపి వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి తదితరులు హాజరు అయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషీ తదితరులు

## 14 మంది ఎంపీల సస్పెన్షన్ రద్దు

### అఖిలపక్ష సమావేశంలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

### బడ్జెట్ సమావేశాలకు సహకరించాలని వినతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 31వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. మొత్తం 14 మంది విపక్ష ఎంపిలపై వేసిన సస్పెన్షన్‌వేటును ఎత్తివేస్తున్నట్లు సమావేశంలో కేంద్ర మంత్రిప్రకటించారు. మంగళవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదానికి అన్నిపార్టీలు సహకరించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి విపక్ష పార్టీ సభ్యులను కోరారు. వచ్చే ఏప్రిల్ లేదా మేనెలలోనే ఎన్నికలు జరగనుండటంతో తాత్కాలిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడుతున్నారు. ఈక్రమంలో సాంప్రదాయం ప్రకారం అన్ని రాజకీయ పక్షాలతో పార్లమెంటు హౌస్‌లో సమావేశం

>>2

## దివ్యాంగులకు వీలయ్యేలా ఎన్నికలు నిర్వహిస్తాం



### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ మీనా

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి :** 2024 సార్వత్రిక ఎన్నికలు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. దివ్యాంగులు అందరికీ ఓటు హక్కు ఉండాలి, వారు సానుకూల వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని వసతులు ఉండాలి అనే నినాదంతో ఎన్నికల కమిషన్ పని చేస్తోందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్దా ర్యాంపులు ఏర్పాటు చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు కోరితే ఇంటివద్దే ఓటు నమోదు చేసే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే వికలాంగులు బీఎల్ఓ ద్వారా ఆర్వోకు ఫార్మ్ 12 డి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ మంది వికలాంగులు ఉన్న పోలింగ్ స్టేషన్లలో రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్ ఎన్సీసి వంటి సంస్థల నుంచి ఎంపిక చేసిన వ్యక్తులను వాలంటీర్లుగా నియమించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. దివ్యాంగు ఉద్యోగులు, నిండు గర్భిణీ/బాలింత ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వనున్నామన్నారు. అందుకు తగ్గట్టుగానే ఉద్యోగుల సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలను కోరామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో అందరికీ అందుబాటులో ఎన్నికలు రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడంలో దివ్యాంగులు ఎదుర్కొన్న సమస్యలు వాటికి పరిష్కారాలను సూచించాలని దివ్యాంగ సంఘాల ప్రతినిధులను కోరారు. వారి అభ్యర్థన మేరకు జిల్లా స్థాయి నియోజక వర్గ స్థాయి అందరికీ అందుబాటులో ఎన్నికలు కమిటీలలో దివ్యాంగ సంస్థలు ప్రతినిధులను భాగస్వామ్యం చేసే విధంగా ఆదేశాలు జారీ

>>2

# ఇంకా మార్పులు, చేర్పులు

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:**పార్లమెంట్,అసెంబ్లీ ఇన్‌చార్జిల మార్పుపై సిఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది, ఎక్కడిక్కడ అభ్యర్థుల నియామకం విషయంలో ఆయా సంస్థల నివేదికలతో పాటు,తాను స్వయంగా సర్వే చేయించి తెప్పించుకున్న అప్డేట్ సమాచారాన్ని అనుసరించి ఆయన మార్పులు చేర్పులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలుగా విడుదల చేసిన జాబితాల అనంతరం అలిగిన నాయకులను బుజ్జగించే పనిలోను ఆయన నిమగ్నమై ఉన్నారు.ఇందుకు ఆయన పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు సజ్జల రామ కృష్ణారెడ్డి,విజయసాయిరెడ్డి,వైవి సుబ్బారెడ్డిల సహకారాన్ని తీసుకుంటున్నారు.వారు అభ్యర్థుల మనోభావాలను వింటున్నారు. సిఎం జగన్ కార్యదర్శి ధనుంజయరెడ్డి ఆయా ప్రాంతాలనుంచి వచ్చిన నేతలతో మాట్లాడుతున్నారు.ఎవ్వరితో మాట్లాడినా తుది నిర్ణయం సీఎం జగన్‌దే అని వారు స్పష్టం చేస్తున్నారు. గత నాలుగు జాబితాల రూపకల్పన అనుసరించిన విధానంలో కాకుండా సీఎం జగన్ నాయకులతో మార్పులు,చేర్పులపై సరళంగా మాట్లాడుతున్నారు. ఆయా నియోజకవర్గ పరిస్థితులను గురించి వివరిస్తున్నారు. మంగళవారం సిఎం కార్యాలయానికి మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు,ఎంపీ ఆదాలల ప్రభాకర రెడ్డి, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్(ముమ్మడివరం),పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (మాచర్ల), బుర్రామధుసూధన్(కనిగిరి), ధనలక్ష్మి (రంపచోడవరం), ఎమ్మెల్సీ అనంతబాబు తదితరులు వచ్చారు. సిఎం జగన్ మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్‌తో ఫోన్‌లో ప్రత్యేకంగా మాట్లాడంటున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ మంత్రి జోగి రమేష్ విషయంలో అధిష్టానం పట్టించుకోవడం లేదనే అసంతృప్తితో ఉన్నారు.ఇప్పటికే ఆయన టిడిపి టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం.నిన్న మంత్రి జోగి రమేష్‌ను నియోజకవర్గ మార్పు అంశంపై సిఎం జగన్ సున్నితంగా మందలించినట్లు సమాచార నేపథ్యంలో వసంతతో సిఎం జగన్ మాట్లాడినట్లు చెబుతున్నారు. వసంతనే తిరిగి మైలవరం నుంచి బరిలో దింపాలనే నిర్ణయంతో అధిష్టానం ఉందంటున్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా వైకాంగ్రెస్‌పార్టీ రాజకీయం గరంగరంగా ఉంది,.ఇక్కడ ప్రతి అసెంబ్లీ సీటులో తన అనుచరులుండలనే దిశలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం.ఆయన వైఖరిని సిఎం జగన్ తప్పుపట్టినట్లు చెబుతున్నారు.ఎన్నిసార్లు నచ్చచెప్పినా బాలినేని అప్పటికి సరే అని తరువాత మొరాయించడం పట్ల సిఎం జగన్ అసహనంతో ఉన్నారంటున్నారు. ఎస్సీ,బీసీ అభ్యర్థులు తమ చెప్పుచేతల్లో ఉండాలనే ప్రాంతీయ పెత్తందారితనం మానుకోవాలని బాలినేనికి సిఎం జగన్ గట్టిగానే సూచించారంటున్నారు.ఈ క్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నారంటున్నారు.ప్రస్తుతం ఒంగోలు సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ స్ధానాన్ని సీఎం జగన్ తిరస్కరించినట్లు తెలిసింది.ఆయన్ను గిద్దలూరు నుంచి పోటీ చేయాలని సూచించినట్లు సమాచారం.తన కుమారుడు ప్రణీత్‌రెడ్డికి ఒంగోలు ఎంపీ సీటును ఇవ్వాలని బాలినేని కోరుతున్నట్లు గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతుంది. ఈ సీటు ప్రణీత్‌కు ఇచ్చేది లేదని సిఎం జగన్ స్పష్టం

>>7

> **అలిగిన వైఎస్సార్సీ నాయకులకు బుజ్జగింపు**
>
> **తుది నిర్ణయం సిఎం జగన్‌దే! బాలినేనికి గిద్దలూరు!**
>
> **జోగికి పెనమలూరే! వసంతకు మళ్లీ మైలవరం సీటు?**

## విధ్వంస పాలనకు ముగింపు పలకాలి - చంద్రబాబు

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందాం.. అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.. మంగళవారం పార్టీకార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బ్రిటీషు వారిని పారద్రోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలన్నారు. మంచికి మద్దతు పలుకుతూ,రామరాజ్య స్థాపనకు మనవంతు కృషి చేయటమే జాతిపితకు మనమిచ్చే అసలైన, ఘనమైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు.

## 'క్రీడల్లో అత్యున్నత స్థానమే లక్ష్యం'

**మంగళగిరి, జనవరి 30,ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని క్రీడల్లో అత్యున్నత స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సముదాయాలను ఏరా ్పటుచేసి క్రీడాకారులకు ఉన్నతమైన శిక్షణ అందిస్తున్నారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరి-తాడేపల్లి నగర పాలకసంస్థ పరిధిలో తెనాలిరోడ్డు అత్మకూరు సమీపంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ.8.50కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన షేక్.షంషేర్ ఖాన్ మెమోరియల్ స్విమ్మింగ్ ఫూల్,ఎంటిఎంసి స్కేటింగ్ రింగ్‌ను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,సంయుక్త కలెక్టర్ రాజకుమారి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి క్రీడా సముదాయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్ ్పంచారు.స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్‌లో క్రీడలను లాంఛనంగా ప్రారంభించి పరిశీలించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ యువతకు, విద్యార్థులకు శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రాచీన కాలం నుండి కూడా గురుకులాల్లో సైతం విద్యార్థులకు విద్యతోపాటు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా క్రీడల్లో శిక్షణ ఇచ్చేవారన్నారు.ప్రస ్తుతం విద్యా ్యసంస్థల్లోనూ విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్

>>2

## వైఎస్ ఆశయ సాధనకే షర్మిల కాంగ్రెస్ పగ్గాలు



మంగళవారం మడకశిరలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరా రెడ్డి

### బిజెపి తొత్తులుగా జగన్, చంద్రబాబు, పవన్

### రాష్ట్రంలో రాజన్న రాజ్యం తెస్తాం: సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరా

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో:** దేశంలో బిజెపి పార్టీకి అధికారం ఇస్తే దేశం అధోగతి పాలవుతుందని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి దేశానికి చీడ పురుగుల్లాగా ఉన్నాయని వాటిని ప్రోత్సహించరాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మడకశిర పట్టణంలోని నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకురావాలని దృఢ సంకల్పంతో కొత్తగా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన షర్మిలారెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాలో

>>2



మంగళవారం కోర్టుకు హాజరైన టిడిపి నేతలు

## సమైక్యాంధ్ర కేసుల్లో టిడిపి నేతలకు విముక్తి

### తీర్పు వెలువరించిన ఎంపి, ఎమ్మెల్యేల కోర్టు

### కేసులో మాజీమంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, బికె పార్థసారధి ప్రభృతులు

**అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో :**సమైఖ్యాంధ్ర కోసం పోరాడి అనేక కేసులు ఎదుర్కొన్న టిడిపి నేతలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో అప్పట్లో సమైఖ్యాంధ్ర కోసం టిడిపి నేతలు చాలా పోరాటాలు చేశారు.నిరసనలు, ధరా ్నలు, దిగ్బంధాలు నిర్వహించారు. ఇలాంటి అనేక అంశాల్లో పోరా డిన పలువురు టిడిపి నాయకులపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. 2013లో అనంత పురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నేతలపై కేసులు నమోదు చేశారు. 147, 149, 336, 427, 506 ఆర్/డబ్ల్యూ14 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. మాజీ

>>2

# వార్త

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.


-జి.ముర్రే

## మాటల్లోనే గాంధీయిజం!

'జనవరి ముప్పై సోదరా, జాతికి ముప్పైనాదిరా, కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా'.ఎంతో ఆవేదనతో అన్నాడు ఒకకవి. వాస్తవానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయే కాదు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులు ఎందరో మద్యపానాన్ని ఈ దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. కాంగ్రెస్‌పార్టీ కూడా ఎన్నో తీర్మానాలు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ పెట్టింది. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే. ఆనాడు తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవికావు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది.ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు, బిడియం ఉండేవి. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యం అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఎంతవరకు వెళ్లిందంటే చివరకు వివాహాది కార్యక్రమాల్లో భోజనానికి ముందు మద్యం సరఫరా చేయడం గౌరవంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వం కూడా ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే రోజులు వచ్చాయి. గాంధీ వారసులమని చెప్పుకుంటున్నవారు పార్టీలు వేరైనా గాంధీ సిద్ధాంతాలు అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు యేటా క్రమం తప్పకుండా మహాత్ముని జయంతులు, వర్ధంతులు నిర్వహిస్తున్న పాలకులు మద్యనిషేధం విషయంలో మాత్రం అందుకు పూర్తిగా భిన్నమైనబాటలో నడుస్తున్నారు. మంగళవారంగాంధీ వర్ధంతినాడు రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలు కేంద్ర పెద్దలెందరో, మరొకపక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర నేతలు గాంధీ సమాధివద్దకు చేరుకొని ఆయనకు నివాళ్లు అర్పించి ఆయన సిద్ధాంతాలతోపాటు ఆయన బాటలోనే నడుస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. దశలవారీగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. అసలు యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని చూస్తే మద్యం ఏస్థాయిలో వినియోగం అవుతుందో తెలుస్తుంది. ఏమిచేసి అయినా మద్యం ద్వారా ఎంత వీలైతే అంత,ఎలా వీలైతే అలా పెంచుకోవాలనే ధ్యేయమే విధానానికి అమలు చేసేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారు.


తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణిపెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపు విధానం ఎవరి ఆలోచనేమో కానీ గ్రామాలకు గ్రామాలనే మద్యం మత్తులో ముంచుతున్నాయి. రికార్డుపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకుండాపోతున్నది. కారుచౌకగా లభించే నాటుసారా, గుడంబా తయారీ కొన్నిప్రాంతాల్లో కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులగొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యం అమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీ పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి.వారు పదిబట్టీలను పగులగొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి.చివరకు ఎలా వచ్చిందంటే ఈ అక్రమవ్యాపారులను ఎలాగూ నియంత్రించలేమని, కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారుచేసి నాటుసారాతాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రంగుకలిపిన నాటుసారా, రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్లు కలిపి రంగుపొడి చల్లి సీసాలు నింపితే చీప్ లిక్కర్ తయారవుతుంది. తగిన పరిమాణంలో నీళ్లు కలవకపోయినా, వాడేరంగులు కాలంచెల్లినా,ఖాళీ సీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్‌కాస్తా విషతుల్యంగా మారుతుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాలు పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. వ్యాపారులకు ఆదాయం తెచ్చిపెట్టే ఈచీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రస్థానంలో ఉన్నాయి.ఈ చీప్‌లిక్కర్ తాగిలక్షలాది మంది నిరుపేదలు అనేకరోగాల బారినపడి ఆస్పత్రిపాలవుతున్నారు.అందులో కొందరి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరికొన్ని తాగితాగి కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో అసువులు బాస్తున్నారు. ఇంకొందరు కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులబారిన పడుతున్నారు. మొత్తంమీద అనేక రూపాల్లో మద్యం ప్రజాజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నది.తాగుడు కారణంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు లాంటి నేరాలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. కొందరు మైనర్లు కూడా ఈ మత్తుకు అలవాటుపడుతున్నారు. యేడాదియేడాదికి మద్యం సేవించేవారి సంఖ్య పెరిగిపోతున్నది.మద్యం రక్కసిని మట్టుపెట్టడమే అసలైన ప్రజాసంక్షేమం అన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ఇలా మద్యాన్ని ఏరులాపారిస్తూ మరొకపక్క యేటా మహాత్ముని స్మరించుకుంటూ నిర్వహించుకుంటున్న ఆయన వర్ధంతులకు, జయంతులకు అర్థం ఉండదు.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియట్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

## ప్రజావాక్కు



### కరవు భత్యం మంజూరు చేయాలి

**కొత్తగా** కొలువు తీరిన కొత్తప్రభుత్వం ఇప్పటివరకు కరవు భత్యం మంజూరు చేయలేదు. కొలువు తీరగానే కరవు భత్యం ఇస్తామని చెప్పిన కొత్త ప్రభుత్వం కరవు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు వల్లే తమ ప్రభుత్వం ఏర్పడిందని స్వయంగా సి.యం పలుసార్లు చెప్పడం జరిగింది. నూతన సంవత్సరం సంక్రాంతి కానుకగా డిఏ ప్రకటిస్తారనే ఆశలోఉద్యోగ,ఉపాధ్యాయులుఉన్నారు. కానీ ప్రకటించకపోవడం వల్ల నిరాశకు గురయ్యారు. ఇప్పటికే నాలుగు డి.యేలు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రి త్వరగా నిర్ణయం తీసుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని డి.ఏలను ఒకేసారి మంజూరు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైలెన్సర్లరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు.శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### అతిక్రమిస్తున్న రూల్స్

**ట్రాఫిక్** రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలామంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసి చేతులు దులుపేసుకుంటున్నారు. మరలా పాపం జనాలు అవి ఏదో కష్టంకుఓర్చి అలవాటు చేసుకుంటే ఎవరో మంత్రివర్యులు వస్తున్నారో ఇంకా ఎవరో పెద్ద మనుషులు వస్తున్నారో అని సడెన్‌గా రూల్స్ మార్చేస్తున్నారు. ఇక వాహనాలు నడుపువారు ఎక్కడ వరకు వెళ్లి చుట్టూ తిరిగి గమ్యం చేరుకోవాలో తెలియడం లేదు. ఈ అవకతవలకపై దృష్టి పెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-గార్లపాటీ సీతారామయ్య, హైదరాబాద్

### వలంటీర్లు పార్టీ కార్యకర్తలా?

**అవును** వలంటీర్లు పార్టీ కార్యర్తలే. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి తెలిసిన విషయమేఇది. నాడుప్రభుత్వం వలంటీర్లను నియమించిన వేళఅంబటిరాంబాబు, విజయ్‌సాయి రెడ్డిలతోపాటు మిగతా వైసిపి పెద్దలు ఎందరో బహిరంగంగా అదే మాట అన్నారు. మరి నేడు సాక్షాత్తు ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ సభలో వలంటీర్లు తమ కార్యకర్తలేనని అంగీకరించారు. ప్రభుత్వ ఖజానా నుండి ప్రజల సొమ్మును కార్యకర్తలైన వలంటీర్లకు యేటా 1500 కోట్ల రూపాయలు వేతనంగా ఇచ్చి పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. ప్రజలకు సేవచేయడానికి వలంటర్లీలను నియమిస్తేవాళ్లు చేసిందేమీ లేదు. 50శాతం పైగా వలంటీర్లు స్వగ్రామాలలో లేరు. పట్టణాలకు చదువుల నిమిత్తంవెళ్లిపోతున్నారు. ఏదో మొక్కుబడిగా ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే పింఛన్లు పంపిణీ మాత్రమేకనబడుతుంటారు.అర్హులకు పింఛన్లుఅందేది తక్కువ. అర్హులుకాని వారికే ఎక్కువ.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యార్థులకు మోడీ సూత్రాలు

ప్రధాని మోడీ నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. పరీక్షల ముందు విద్యార్థులలో ఒత్తిడిని, భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని 2018లో ఈ కార్యక్రమం ప్రారంభించారు.జనవరి 29న నిర్వహించిన ఈపరీక్షా పే చర్చ 7వఎడిషన్‌ను 2.26కోట్లమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వీక్షించారు. పోటీ సవాళ్లు జీవితంలో ప్రేరణగా నిలుస్తాయని,మీరుమీతోనే పోటీపడాలని ప్రధాని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చవద్దని, పిల్లల రిపోర్టు కార్డు విజిటింగ్ కార్డుగా చూడొద్దని సూచించారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయండి

**ఎపిలో** ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.అహోబిలం, శ్రీశైలం,మహానంది,యాగంటి, బనగానపల్లె, రవ్వలకొండ, నవనందిక్షేత్రాలు, మంత్రాలయం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. బెలున్‌గుహలు ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. వీటిని చూడడానికి తెలంగాణా నుంచి దేశంలో ఎన్నో ప్రాంతాల నుంచి భక్తులు పర్యాటకులు వస్తుంటారు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## మాల్దీవ్,మణిపూర్ సమస్యల పరిష్కారం అవసరం

**పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది.మాల్దీవులమీద అరబ్‌దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆప్రభావాన్ని తగ్గించేచర్యలు మనదేశం తలపెట్టాలి.ఆర్థికంగా,రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవులవాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంకలాంటి దేశాలుకూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం.విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి.**



రావులపాటి సీతారాంరావు

సార్వత్రిక ఎన్నికల ముందు భారత ప్రభుత్వాన్ని రెండు సమస్యలు ఇబ్బంది పెడుతున్న సూచనలు కనపడుతున్నాయి. ఒకటి మాల్దీవ్ సమస్య.విదేశాంగశాఖ పరిధి లోది. రెండవది మణిపూర్‌ను అంతర్గత సమస్యగా భావించవచ్చు. మొదట మణిపూర్‌ను పూర్తి అవగాహనతో విశ్లేషిస్తేనే సమస్య పూర్వాపరాలు క్షుణ్ణంగా అర్థంచేసుకోవచ్చు. దాదాపు ఎనిమిది నెలల కిందట మణిపూర్‌లో రెండు జాతుల మధ్యఎడతెగని గొడవలు, తీవ్ర పరిస్థితులు ఉద్రిక్తతలకు దారితీసాయి. లోయ ప్రాంతాలలో ఉండే మెయితీ జాతికి, కొండల్లో ఉండే కుకీ-జో జాతికి ఎన్నాళ్ల నుంచో ఉన్న శతృత్వాలు శృతిమించి, ఒకరినొకరు ద్వేషించుకోవడమే కాకుండా, భీకర పోట్లాటలకు దిగే పరిస్థితులు కూడా ఏర్పడడం తెలిసిన విషయమే! ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం వారిని వెళ్లగొట్టడం నిత్యకృత్యంగా మారిపోవడంతో వలసలు ఎక్కువై ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టాయి. ఎవరి ప్రాంతంలోకివారు వెళ్లిపోలేని పరిస్థితి రోజురోజుకూ ఎక్కువయింది. పిల్లల చదువు కుంటుపడింది. అనారోగ్య పరిస్థితులు పెచ్చరిల్లాయి. రాష్ట్ర ప్రభుత్వపు అధికారం కుకీ-జో వారు నివసించే కొండ ప్రాంతాలలో చెల్లని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌కు కేవలం ఒక జాతికి సంబంధించిన వాడిగానే ముద్రపడటం వలన పరిపాలనలో నిమిత్తమాత్రుడయ్యాడు. అసెంబ్లీ సమస్యను పరిష్కరించే స్థితిలో లేదు. చివరకు మీడియా, ప్రాంతాల ప్రజలు కూడా జాతుల వారీగానే విభజింపబడటమే కాకుండా ఆలోచనా విధానం కూడా ఆ విధంగానే మారటంతో సమన్వయం కొరవడింది. ఆర్మీ-పారా మిలిటరీ దళాలను కూడా ఆ కోణంలో నుంచే చూడటం ప్రభుత్వాలకూ, ప్రజలకూ అలవడింది. ఆర్టికల్ 355ను వాడకుండా శాంతిభద్రతల సమస్యగానే పరిగణించి కేంద్ర ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మణిపూర్ సందర్శన తర్వాత కూడా రెండు జాతుల మధ్య సమస్యలు సమసిపోలేదు.మొరెహో పట్టణంలో హింసాకాండ తర్వాత హోంశాఖకు సంబంధించిన అధికారులు కొందరు అక్కడి ఎం.ఎల్.ఏలు సంఘటిత చర్యలు తలపెడతాం అనటంతో ఈపట్టణ ప్రాంతాలను సందర్శించారు. రెండుజాతులూ పోలీసు వారి ఆయుధాలను వశపర్చుకొని 'డిఫెన్స్ స్క్వాడ్స్'లా పనిచేస్తున్నాయి.ఆవిధంగా ప్రభుత్వాలను లెక్కచేయకుండా మరింత శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండటంతో సామాన్య జనానికి భద్రత, రక్షణ కరవైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం జరుగుతున్న అలజడిని మైనమార్ గొడవ వల్ల వచ్చిన చిన్ తెగకు సంబంధించిన కాందిశీకులపై నెట్టివేసి మరో సమస్యకు దారితీసారు. ఫ్రీ మూమెంట్ రిజైమ్ బార్డర్స్‌లో ఉండటంవల్ల వాణిజ్యపరంగా మణిపూర్‌కు ఉన్న ఆర్థికసౌకర్యాలు కూడా తగ్గే సూచనలు కనపడటమే కాకుండా ఎఫ్.ఆర్.ఎమ్ అరికట్టాలనే ఆలోచన కూడా కేంద్రానికి వస్తుండవచ్చు. ఒక విధంగా డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రించే అవకాశం దీనివల్ల లభిస్తుంది కానీ స్వేచ్ఛగా రెండు దేశాల బార్డర్స్‌లోని ప్రజల మధ్య వాణిజ్యం దెబ్బతినే ఆస్కారమే ఎక్కువగా కనపడుతున్నది. రాహుల్ గాంధీ మణిపూర్‌లో జోడోయాత్ర శాంతికోసం తలపెట్టడం రాజకీయంగా మరో సమస్యను లేవనెత్తింది.దానిని దమనకాండతో ప్రభుత్వం ఎదుర్కోవాలని ప్రయత్నించాలనుకోవడం పౌరులకు దేశంలోఎక్కడైనా తిరుగుతూ పార్టీ విధా



నాలను తెలియపర్చే హక్కునూ, పౌరుల స్వాతంత్ర్యాన్ని నియంత్రించినట్లే అవుతుంది. మణిపూర్ సమస్య ముందే చెప్పినట్లు ప్రభుత్వానికి జటిలమైన సమస్యగా మారి తక్షణ పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వానికి ప్రతికూలపరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకు ఏదో ఒకమార్గం మణిపూర్ సమస్యకుఅన్వేషించక తప్పదు. మాల్దీవ్ దౌత్యపరమైన సమస్య.మాల్దీవ్ దీవులను ఇండియన్ టూరిస్టులు బహుళ సంఖ్యలో దర్శించేవారు. అయితే మాల్దీవియన్ మినిష్టర్లు మన పర్యాటకులపై అవమానకరంగా మాట్లాడిన నేపథ్యంలో ఇండియన్ మాల్దీవుల షోడౌన్ మొదలైంది. మాల్దీవుల దర్శనను బాయ్‌కాట్ చేయాలన్న బలమైన కోరిక భారతీయులలో తలెత్తటంతో మాల్దీవ్ ప్రభుత్వం మినిష్టర్లను తొలగించింది. కానీ సమస్య పరిష్కారం కాలేదు.పైగా మాల్దీవుల్లో ఉంచబడిన ఇండియన్ ఆర్మీ బలగాలమీద కూడా విమర్శలు ఆదీవుల్లో మిన్నుముట్టాయి. అది అసలే నాజూగ్గా ఉన్న సమస్యను మరింత జటిలం చేసింది. పులిమీద పుట్రలా చైనీస్ 'రిసెర్చ్'షిప్ 'షియాంగ్ హాంగ్ 03' ఫిబ్రవరి నెలలో 'మేలె'లో స్థిరపడే వార్త కూడా మనవిదేశాంగ శాఖను కలవరపరిచింది.హిందూ మహాసముద్రంలో చైనీయుల షిప్స్‌ను స్టేషనరీగా ఉంచటాన్ని భారతదేశం తీవ్రంగా ఆక్షేపించింది. ఈ రిసెర్చ్ నావలు శ్రీలంకను సందర్శించడం ప్రతిఘటించడంతో శ్రీలంక ప్రభుత్వం బ్యాన్ చేసింది. రిసెర్చి పేరుతో మిలటరీ సివిల్ విషయాల సమాచార సేకరణ ఆపే ప్రయత్నం చేసింది. కొత్త ముయిజా ప్రభుత్వం మన ప్రభుత్వంతో ఉన్న హైడ్రో గ్రాఫీ అగ్రిమెంట్‌ను రద్దుచేయడం ఇందుకు ప్రతిగా చేయడం గమనించదగ్గ విషయం. ఇండియన్ వ్యతిరేకప్రచారంతో ముయిజా ఈ మధ్య జరిగిన ఎన్నికలలో గెలిచాడు. అంతేగాదు ఇండియన్ అధికార గణాన్ని మాల్దీవుల నుంచి నెట్టివేసే ప్రయత్నంతోపాటు టర్కీ,యుఎఇ, చైనాను సందర్శించటమే ముఖ్యకార్యక్రమంగా పెట్టుకోవడం మనకు అలజడి కలిగించే విషయమే. ప్రధాని నరేంద్రమోడీ ముయిజా, డిసెంబర్‌లో కలిసి హైలెవెల్ కోర్ గ్రూప్'ను సమస్యల పరిష్కారానికి నెలకొల్పారు కూడా.విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా మాల్దీవ్ విదేశాంగ మంత్రిని తదితర ముఖ్యులను పోయినవారం కలిశారు.మాల్దీవులు ఇతర బలమైన దేశాల సహాయ సహకారాలు ఆర్థికంగా,రక్షణపరంగా పొందాలని తాపత్రయపడటం మనదేశం ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన విషయమే. సార్వభౌమాధికారం రెండు దేశాలకూ ముఖ్యమే కానీ రెండుదేశాలమధ్య పొరపొచ్చాలు,గొడవలు, తలెత్తి పెద్దసమస్యలుగా మారకుండా ఉండటం కూడా ముఖ్యమే. 'యాంటీ ఇండియా' పాలసీ కొత్త ప్రభుత్వానికి మేలు చేయలేదన్న నిజాన్ని'మేలు'లో జరిగిన మేయర్ ఎన్నికలను ఈ మధ్య ముయిజీ ప్రభుత్వం కోల్పోవడం నిరూపించింది.ఆ విషయం మాల్దీవ్ ప్రభుత్వాన్ని ఇరుకులో పడేసింది కూడా. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై ఆ ప్రభావం ఉంటుందేమోకానీ మాల్దీవ్ ప్రభుత్వం భయపడుతున్నది. అందుకనే చైనా నావలను పోర్టును సందర్శించడం వరకే పరిమితి చేసి కట్టడి చేసింది. ఇది ఒక విధంగా మన నిశ్శబ్ద విదేశీ దౌత్యం ఫలితాలు చూపుతున్న దానికి నిదర్శనంగా భావించవచ్చు. సమతుల్యతతో సమన్వయంతో కూడిన విదేశాంగ చర్యలు మాల్దీవ్ తీర సమస్యలకు పరిష్కారంగా మారి రెండుదేశాల మధ్య మళ్లీ సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని కోరటంలో తప్పులేదు. పర్యాటకులకు మాల్దీవులపై ఆసక్తి కలిగే విధంగా రెండు దేశాలు చర్యలు చేపడితే వెనుకటి స్నేహవాతావరణం పునరుద్ధరించబడుతుంది.ఆబాధ్యత రెండు దేశాలు తీసుకుంటేనే పురోగతి సాధించడం సాధ్యపడుతుంది. మాల్దీవుల మీద అరబ్ దేశాల ప్రభావం పడుతున్నది.దౌత్యపరంగా ఆ ప్రభావాన్ని తగ్గించే చర్యలు మనదేశం తలపెట్టాలి. ఆర్థికంగా, రక్షణపరంగా మాల్దీవు ప్రభుత్వానికి భారతదేశం వెన్నంటి ఉంటుందన్న స్పష్టమైన అవగాహన ఆ దీవుల వాసులకూ ప్రభుత్వానికి రావాలి.శ్రీలంక లాంటి దేశాలు కూడా చైనాకు దగ్గరపడటం భవిష్యత్తులో మనకు హానికరం. విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు ఈ పరిణామాల దృష్ట్యా అవసరమేమో అన్న విషయం విదేశాంగ నిపుణులు ఆలోచించి సత్వర నిర్ణయాలకు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. •

## ఉరి తీరు మారేనా! ఇది సబబేనా?

డి.జె.మోహన్‌రావు

జనవరి 25,2024న అలబామా నైట్రోజన్ హైపోక్సియాను ఉపయోగించి కెన్నెత్ స్మిత్‌ను ఉరితీసింది. ఇది అమెరికన్ చరిత్రలో మొదటిది. ఈ పద్ధతి సెకన్లలో అపస్మారక స్థితికి కారణమవుతుందని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టులకు హామీ ఇచ్చినప్పటికీ నైట్రోజన్ వాయువు ప్రారంభమైన తర్వాత మిస్టర్ స్మిత్ చాలా నిమిషాల పాటు మేల్కొని కనిపించినట్లు అతను మరి కొన్ని నిమిషాలపాటు గట్టిగా ఊపిరి పీల్చుకునే ముందు కనీసం రెండు నిమిషాలు వణుకుతున్నట్లు, మెలితిప్పినట్లు సాక్షులు నివేదించారు. మిస్టర్‌స్మిత్ అలబామాలోని జెఫర్సన్ కౌంటీలో 1988లో ఎలిజబెత్ సెన్నెట్ హత్యకు పాల్పడి దాదాపు 34 సంవత్సరాలుగా మరణశిక్షలో ఉన్నాడు. యు.యస్‌లో ఉరి, విద్యుద్ఘాతం, గ్యాస్ చాంబర్, ఫైరింగ్ స్క్వాడ్, ప్రాణాంతకమైన ఇంజక్షన్ వంటివి అమలు చేయడానికి ప్రాథమిక సాధనాలు. సాధారణంగా ప్రాణాంతక ఇంజెక్షన్లలో ఉపయోగించే మందులను అందించడానికి ఔషధ తయారీదారుల ప్రతిఘటన కారణంగా కొన్ని దేశాలు ఇప్పుడు ప్రాణాంతక ఇంజెక్షనుకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుమతిస్తున్నాయి. లెథల్ ఇంజెక్షన్ అనేది అమలులో అత్యంత విస్తృతంగా ఉపయోగించే పద్ధతయినా కూడా మిగిలిన విధానాలను అమలు చేస్తున్నాయి. యునైటెడ్ స్టేట్స్‌లో ఒక ఖైదీని ఉరితీయడం పట్ల యు.యన్ మానవ హక్కుల చీఫ్ తీవ్రవిచారం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం ప్రకారం స్మిత్‌కు నైట్రోజన్ అస్ఫిక్సియేషన్ ద్వారా ఉరిశిక్ష విధించడం హింస, క్రూరమైన, అమానుషమైన శిక్షగా పరిగణించబడుతుందని ఈ పద్ధతి ద్వారా అమలు చేయడానికి ముందు అలబామా మత్తు ఎటువంటి ఏర్పాటు చేయలేదని, అమెరికన్ వెటర్నరీ మెడికల్ అసోసియేషన్ ఈ పద్ధతిలో అనాయాసంగా ఉన్నప్పుడు పెద్ద జంతువులకు కూడా మత్తుమందు ఇవ్వాలని సిఫార్సు చేస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి రవీనా శందసాని అన్నారు. ప్రతి సంవత్సరం, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ మునుపటి సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మరణశిక్ష వినియోగంపై నివేదికను రూపొందిస్తుంది. 2022లో మరణశిక్షకు సంబంధించిన కీలక సంఖ్యలు, గణాంకాలు ఇలా ఉన్నాయి. 2022లో మొత్తం 883 మరణశిక్షలు నమోదయ్యాయి. చైనా ప్రపంచంలోనే అగ్రగామిగా ఉరితీసింది. చైనా, ఇరాన్, సౌదీ, అరేబియా, ఈజిప్ట్, యుఎస్ఎ 2022లో అత్యధికంగా నమోదైన మినహాయింపులు కలిగిన దేశాలు. సౌదీ అరేబియాలో నమోదైన 196 మరణశిక్షలు ఈ దేశంలో 30ఏళ్లలో అత్యధిక వార్షిక మరణశిక్షలు. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి.2022 చివరి నాటికి 28,282 మందికి మరణశిక్ష విధించబడింది. 2017 నుండి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో న్యాయపరమైన ఉరిశిక్షలు నమోదయ్యాయి. సౌదీ అరేబియాలో ఒక్కరోజే 81 మందికి ఉరిశిక్ష అమలు చేశారు. 20దేశాలు ఉరిశిక్షలను అమలు చేశాయి. ఆరుదేశాలు మరణ శిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. 2022లో నమోదైన ఉరిశిక్షలు ఐదేళ్లలో అత్యధికస్థాయికి చేరుకున్నాయి. మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికాలోని అత్యంత అపఖ్యాతి పాలైన ఉరిశిక్షకులను హతమార్చారు. మరణశిక్షపై వార్షిక సమీక్షను విడుదల చేస్తూ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. 20 దేశాల్లో మొత్తం 883 మందికి మరణశిక్ష విధించబడింది. ఇది 2021 కంటే 53 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత యేడాది చైనాలో అమలు చేయబడిన వేలాది మందిని చేర్చని ఉరిశిక్షలలో ఈపెరుగుదల దేశాలునాయకత్వం వహించాయి. మధ్యప్రాచ్యం,ఉత్తర ఆఫ్రికాలో, నమోదు చేయబడిన గణాంకాలు 2021లో 520 నుండి 2022లో 825కి పెరిగాయి. ఇరాన్‌లో నమోదైన ఉరిశిక్షలు 2021లో 314 నుండి 2022లో 576కి పెరిగాయి. సౌదీ అరేబియాలో గణాంకాలు మూడు రెట్లు పెరిగాయి. 2021లో 65 నుండి 2022లో 196కి, 30 యేళ్లలో ఆమ్నెస్టీ నమోదు చేసిన అత్యధికం. అయితే ఈజిప్ట్ 24 మంది వ్యక్తులను ఉరితీసింది. 2022లో ఐదు దేశాల్లో అఫ్ఘానిస్థాన్, కువైట్, మయన్మార్, పాలస్తీనా, సింగ పూర్ ఉరిశిక్షలు మళ్లీ ప్రారంభించబడ్డాయి. 2021తో పోల్చితే 2022లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించబడిన వారి సంఖ్య రెండింతలు పెరిగింది. డ్రగ్ సంబంధిత ఉరిశిక్షలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించాయి. ఉరిశిక్షల్లో దాదాపు 40శాతం మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు సంబంధించినవే. ముఖ్యంగా తరుచుగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారు ఈ కఠినమైన శిక్షద్వారా అసమానంగా ప్రభావితమవుతారు అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామార్డ్ అన్నారు. ఉరిశిక్షలు కొనసాగుతున్నప్పటికీ వ్యక్తులపై విధించిన మొత్తం మరణశిక్షల సంఖ్య అలాగే ఉంది. 2021లో 2,052 నుండి 2022లో 2,016కి స్వల్పంగా తగ్గింది. ఈ దుర్భరమైన నేపథ్యంలో ఆరు దేశాలు మరణశిక్షను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేశాయి. •

## 'రామరాజ్యం'లో పన్నుల పాలన?



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ సందర్శించిన సందర్భంగా రామరాజ్యం పాలన ప్రేరణ తమ పాలన కొనసాగుతున్నట్టు, రామరాజ్యంలో మాదిరిగానే దేశంలో పన్నుల వ్యవస్థ అమలు చేస్తున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల సంపాదనే పరమావధిగా మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న నేతలు తమకు శ్రీరాముని సుపరిపాలనే తమకు ఆదర్శమని,రాముడి మాటే తమ మాట అని ప్రకటించడం విడ్డూరంగా ఉంది. శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాట కోసం 14 సంవత్సరాలపాటు అడవులకు వెళ్లాడు. మోడీ మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని, తిరుపతి వెంకటేశుని సాక్షిగా ప్రకటించి 14 నెలలు కూడా కాకుండానే మాటతప్పి రాష్ట్రానికి మొండి చేయి చూపించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోప్రాజెక్టు నిర్మాణానికి మాత్రమే నిధులు ఇస్తాం, పునర్వాసానికి నిధులు ఇవ్వమంటూ మడత పేచీలు పెడుతున్నారు. రెవెన్యూ లోటు, కరవు జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు వంటి అంశాల ఊసు లేకుండాపోయింది. ఒకటే దేశం ఒకటేపన్ను విధానం అంటూ దేశంలో జిఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) విధానం ప్రారంభిస్తూ పెట్రోలియం ఉత్పత్తులపై రికార్డుస్థాయిలో పన్ను విధించారు. ప్రస్తుతం ఒక లీటరు పెట్రోల్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 19.90లు, డిజిల్‌పై రూ.15.80లు వంతున ఎక్సైజ్ టాక్స్. రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో 27శాతం పన్ను విధిస్తున్నారు.అంతేకాకుండా అంతర్జాతీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరల ఆధారంగా పెరగడం, తగ్గడం ఉంటుందని ప్రకటించారు. వాస్తవంలో అందుకు విరుద్ధంగా ధరలు పెరిగినప్పుడు ధరలు పెంచుతూ, తగ్గినప్పుడు మాత్రం తగ్గిన ఫలితం ప్రజలకు అందకుండా సెస్సుల రూపంలో అదనంగా పన్నులను విధిస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతి లీటరు పెట్రోల్‌పై రూ.32.9లు,డీజిల్‌పై రూ.31.8లు వంతున సెస్ రూపంలో అదనంగా ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. సహజంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా లభిస్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వం విధించే సెస్సుల ద్వారా లభించే ఆదాయం మొత్తం కేంద్ర ప్రభుత్వానికే చెందుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు రూపాయి




కూడా లభించదు. కేంద్ర ప్రభుత్వానికి 2022-23వ సంవత్సరంలో పెట్రోలియం ఉత్పత్తుల జిఎస్‌టి ద్వారా 3,70,365.2 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది.ఈ మొత్తంలో సెస్‌లద్వారా వచ్చినది 21,444.7 కోట్ల రూపాయలు. ఇంటిగ్రేటెడ్ జిఎస్టీ ద్వారా 22,235.8 కోట్ల రూపాయలు. సెంట్రల్ జిఎస్టీ ద్వారా 13,011.6 కోట్లరూపాయల ఆదాయం పొందింది. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పిన మాటకు విరుద్ధంగా ప్రజలపై వేల కోట్ల రూపాయల మేరకు అధిక భారాన్ని మోపడం రామరాజ్యం ఎలా అవుతుందో ఏలినవారికే తెలియాలి. ఇక సర్వీస్ టాక్స్ పేరిట హోటల్ భోజనం చేయడం మొదలుకొని ఇల్లు కొనుగోలు వరకు ఏ రంగాన్ని వదలకుండా విచ్చలవిడిగా పన్నులు విధిస్తున్నారు. ట్రావెన్ కోర్ సంస్థానంలో తల్లిపాలపైపన్నులు విధించినట్టుగా, తల్లిదండ్రులు పిల్లలకు చేసే సేవలకు, పిల్లలు తల్లిదండ్రులకు చేసే సేవలకు, భార్య భర్తకు, భర్త భార్యకు చేసే సేవలకు కూడా సర్వీస్ టాక్స్ విధించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పన్నులు పెంచాలి. ఆదాయం పెంచుకోవాలనే సూచనలు అందిస్తోంది. గతంలో ప్రజలకు సంబంధించిన గృహాలకు ఇంటి పన్నుమాత్రమే ఉండేది.ఇప్పుడు చెత్తపన్ను పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఇంటిపన్నులు పెంచాలంటే అయిదు సంవత్సరాలకు ఒకసారి అసెస్‌మెంట్ చేసి,ప్రజల ఆమోదంతో పన్నులు పెంచేవారు. ప్రస్తుతం అసెస్‌మెంట్ విధానానికి స్వస్తి చెప్పి ప్రతి యేడాది 12 శాతం పన్నుపెంచుతున్నారు. ఇది చాలదన్నట్లుగా కేంద్రప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పట్టణాలు, నగరాలలో చెత్తపన్ను పేరుతో ప్రతినెల300 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈవిధంగా చెప్పుకొంటూపోతే ఎన్ని రంగాల్లో సర్వీస్ టాక్స్‌పేరుతో ప్రజలపై భారం పడుతోందో చెప్పడం సాధ్యంకాదు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఉదాహరణకి మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి 2022-23వ సంవత్సరంలో 73వేల కోట్ల రూపాయలు కేటాయించగా, 2023-24వ సంవత్సరంలో 60వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. బడాబాబులకు లక్షలకోట్ల రూపాయలు ఎగుమతులు, దిగుమతులలో రాయితీ ఇవ్వడమే కాకుండా లక్షల కోట్ల రూపాయల బకాయిలు రద్దు చేస్తున్నారు. 2023 మార్చి నాటికి 2,09,144 కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసినట్టు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. పాలకుల మాటలకు చేష్టలకు ఏమాత్రం పొంతన లేకుండా ఉంది. పాలకులు ప్రజలకు అందిస్తున్నది రామరాజ్యపాలన లేక పన్నుల పేరిట దోపిడీ చేసే దోపిడీదారుల పాలనో తెలుసుకోలేని అమాయకులు కారని తెలుసుకోవడం మంచిది. •

# గాంధీ మార్గమే నేటికీ అనుసరణీయం



మంగళవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మహాత్ముని 76వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు

**న్యూఢిల్లీ, జనవరి 30:** మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ప్రధాని మోడీ ఘననివాళులర్పించారు. అంతేకాకుండా దేశం కోసం ప్రాణత్యాగాలుచేసిన అమరులందరికీ కూడా నివాళులర్పించారు. మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగాకూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమరుల త్యాగాలే స్ఫూర్తిగా దేశ అభివృద్ధి, సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తామని ఆయన అన్నారు. ప్రధానమంత్రితో పాటురాజ్‌ఘాట్‌కు వచ్చిన వారిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించి అక్కడ జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా నివాళులర్పించి ఈసందర్భంగా గాంధీజీ చేసినకృషిని గుర్తుచేసుకున్నారు. స్వదేశీస్ఫూర్తిని నింపిన ఘనత మహాత్ముదేనని అహింసామార్గంలోనే పయనించి స్వాతంత్ర్య సాధనకు అవిరళకృషిచేసిన గాంధీజీ మార్గమే నేటితరానికి అనుసరణీయమని అన్నారు. బిజెపిజాతీయ అధ్యక్షుడు జెపినడ్డా నివాళులర్పిస్తూ బాపూజీ చూపించినమార్గం ప్రతి తరానికి ఆచరణీయమని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకోవాలని, స్వయంసమృద్ధి, స్వదేశీ నినాదం, స్వాతంత్ర్య ఉద్యమాలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని జెపి నడ్డా తన ఎక్స్ ఖాతాలో ట్వీట్‌చేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ మహాత్మా చేసిన కృషిని జాతి ఎప్పటికీ మరువదని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటి సిఎం బ్రజేష్‌పాథక్‌లు కూడా లక్నోలో గాంధీజీకి నివాళులర్పించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి చెన్నైలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సిద్ధికి మహాత్మాచేసిన త్యాగాలకు గుర్తుగా ఆయన వర్ధంతిరోజున దేశం అమర వీరుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. 1948 జనవరి 30వ తేదీన మహాత్మాగాంధీని నాథూరామ్‌గాడ్సే తుపాకితో కాల్చారు.

బిజెపి నేత హత్యకేసు

# 15 మందికి ఉరిశిక్ష

## కేరళ కోర్టు సంచలన తీర్పు

**తిరువనంతపురం, జనవరి 30:** కేరళలోని అలప్పుజ కోర్టు మంగళవారం ఓ సంచనల తీర్పు ప్రకటించింది. కేరళకు చెందిన బిజెపి ఒబిసి నేత రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ)కి చెందిన 15 మంది సభ్యులకు ఉరి శిక్ష విధిస్తూ అలప్పుజ కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి నేతను హత్య చేసిన తీరు చాలా క్రూరంగా ఉందని, దోషులకు గరిష్ట శిక్ష విధించాలన్న ప్రాసిక్యూషన్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఈ తీర్పు ఇచ్చింది. కేరళ బిజెపి ఒబిసి విభాగం నేత రంజిత్ శ్రీనివాసన్‌ను శిక్షణ పొందిన కిల్లర్ స్క్వాడ్ సభ్యులు అతని తల్లి, బిడ్డ, భార్య ముందే క్రూరంగా చంపడం ఓ అరుదైన హత్య అని ప్రాసిక్యూషన్ చేసిన వాదనతో అలప్పుజ కోర్టు న్యాయమూర్తి ఏకీభవించారు. దీంతో ఈ హత్యకు కారణమైన 15 మందిని దోషులుగా నిర్ధారిస్తూ వీరికి ఉరిశిక్షను ఖరారు చేసింది. 2021 డిసెంబర్ 19న ఈ హత్య జరిగింది. ఇందులో పిఎఫ్ఐతో పాటు సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) సభ్యులు కూడా పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న 15 మందిలో ఒకరి నుంచి ఎనిమిది మంది వరకు ప్రత్యక్షంగా ప్రమేయం ఉన్నట్లు ఈ యేడాది జనవరి 20న అలప్పుజ కోర్టు నిర్ధారించింది. నలుగురు వ్యక్తులు హత్యకు పాల్పడినట్లు గుర్తించింది. నేరంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారితో పాటు వీరు మారణాయుధాలతో సంఘటనా స్థలానికి వచ్చారు. శ్రీనివాసన్ తప్పించుకోకుండా అడ్డుకోవడంతో పాటు అతని అరుపులు విని ఇంట్లోకి ఎవరైనా రాకుండా చేయడం వారి లక్ష్యంగా తేలింది.

# 103 యేళ్ల వృద్ధుడు పిన్నవయసు మహిళతో వివాహం

**భోపాల్, జనవరి 30:** మధ్యప్రదేశ్ అరుదైన ఘటన చోటుచేసుకుంది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఓవ్యక్తి ఒంటరితనంతో జీవించలేక తన భోపాల్‌కు చెందిన హబీబ్ నజర్ దేశ స్వాతంత్ర్యం కోసంపోరాడారు. ప్రస్తుతం ఆయన వయసు 103 యేళ్లు. గతంలో ఆయనకు రెండు వివాహాలు జరిగాయి. ఇద్దరు భార్యలుకూడా మరణించారు. ఆ తర్వాత ఆయనను పట్టించుకునే వారు లేకుండా పోయారు. దీంతో ఒంటరితనంతో బాధపడుతున్న ఆయన మరో పెళ్లి చేసుకున్నారు. భర్తకు కోల్పోయిన 49 యేళ్ల ఫిరోజ్ జహన్‌ను వివాహమాడారు. గతేడాదే వీరి పెళ్లి జరిగినా, వీరికి సంబంధించిన ఫోటోలు తాజాగా వైరల్‌గా మారాయి. నజర్ మాట్లాడుతూ, 'జీవితంలో నాకు ఎలాంటి లోటు లేదు. రెండో భార్య మరణించిన తర్వాత ఒంటరితనంతో జీవించలేకపోయా. అందుకే ఫిరోజ్‌సమ్మతితో ఆమెను మూడోవివాహం చేసుకున్నా' అని పేర్కొన్నారు. తాను ఓ వృద్ధుడిని పెళ్లి చేసుకోవడంలో ఎవరి బలవంతం లేదని, ఆయన పూర్తిఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది.

# పూర్ణియాకు చేరిన రాహుల్ జోడోయాత్ర



**పూర్ణియా(బీహార్), జనవరి 30:** కాంగ్రెస్ నాయకుడు, ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మంగళవారం బీహార్‌లోని పూర్ణియా జిల్లాలోకి ప్రవేశించింది. లోక్‌సభ ఎన్నికలకుగాను ప్రచారాన్ని ఇక్కడినుంచే షురూచేస్తారు. కిషన్‌గంజ్ జిల్లాలో ప్రవేశించిన రాహుల్‌గాంధీ బీహార్‌లోని అరారియా జిల్లాలో రాత్రికి బసచేసి అనంతరం మంగళవారం తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగానే మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాహుల్ వెంట స్వరాజ్ అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్‌కూడా పాల్గొన్నారు. పూర్ణియా ర్యాలీలో రాహుల్‌గాంధీ వెంట ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకూడా పాల్గొన్నారు. ఇండియా కూటమినుంచి బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైదొలగడంతో నెలకొన్న అనిశ్చితి అపోహలను నివృత్తిచేసేందుకు కూటమి నేతలందరూ కూడా ర్యాలీకిరావాలని నిర్ణయించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిలేష్‌ప్రసాద్‌షింగ్, లాలూప్రసాద్, తేజస్వి యాదవ్‌లు కూడా ఈ ర్యాలీలోకి వచ్చినట్లు చెపుతున్నారు. పూర్ణియాకు వచ్చేందుకు ఈడీ సమన్ల కారణంగా తేజస్వియాదవ్ రాలేరేమోనని భావించినా ఇద్దరూకూడా హాజరయ్యారనిఅంచనా. 70 ఏళ్లకుపైబడిన లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఇడి అధికారులు తొమ్మిది గంటలపాటు విచారణ చేసారు. అలాగే కుమారుడు తేజస్వియాదవ్‌ను కూడా హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

తండ్రి రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో భూములిస్తే ఉద్యోగం కుంభకోణం పేరిట నమోదయిన కేసుల్లో సిబిఐ, ఇడి దర్యాప్తు సంస్థలు విచారణలు చేస్తున్నారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ ప్రధాన కారనయదర్శి దీపాంకర్ భట్టాచార్య పూర్ణియా ర్యాలీలో పాల్గొంటున్నట్లుప్రకటించారు. దాదాపు గత ఏడాది మాత్రమే బీహార్‌కు హాజరయిన రాహుల్‌గాంధీ కూటమినుంచి వైదొలిగిన నితీష్‌కుమార్‌పై నేరుగా ప్రత్యక్షవిమర్శలకు దిగడంలేదు. ఒత్తిళ్లకారణంగానే మారారని, మళ్లీ తిరిగి వచ్చేస్తారని మీడియా ప్రశ్నలకు ఆయన సమర్థింపు జవాబులిచ్చారు.

# న్యూయార్క్‌లో గాంధీ విగ్రహం ఆవిష్కరణ



**న్యూయార్క్, జనవరి 30:** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మ గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీ తులసీమందిర్ వెలుపల నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్, న్యూయార్క్ చట్టసభ సభ్యురాలు జెన్నీఫర్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. కాగా, సౌత్ రిచ్‌మండ్స్ హిల్స్‌లో ఉన్న గాంధీ విగ్రహాన్ని 2022 ఆగస్టులో దుండగులు ధ్వంసం చేశారు. దీంతో ఆ స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఇందులో భాగంగా గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాజాగా ఆవిష్కరించినట్లు మేయర్ ఎరిక్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తమ నగరంలో ద్వేషానికి తావు లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

# నేను బతికున్నంతవరకూ సిఎఎ అమలు కానీయను

## బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**రాయ్‌గంజ్,(బెంగాల్), జనవరి 30:** తాను బతికుండగా బెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయనీయనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టంచేసారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి పౌరసత్వ సవరణ చట్టం అంశాన్ని విస్తృతంగాప్రచారం చేయడాన్ని మమతా ధ్వజమెత్తారు. ఉత్తర్‌దినాజ్‌పూర్ జిల్లాలోని రాయ్‌గంజ్‌లో ప్రజా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బిజెపి అవకాశ వాదంతో ఈ సిఎఎను లేవదీస్తోందని ఆమె ఆరోపించారు. ఇదంతా కేవలం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందడానికేనని ఆమె ఆరోపించారు. రానున్న వారం రోజుల్లోనే సిఎఎను రాష్ట్రంలో అమలుచేస్తామని పార్టీ జాతీయ నాయకుడు శంతను ఠాకూర్ ప్రకటించిన నేపథ్యంలో మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో స్పందించారు. కాక్‌ద్వీప్‌లో జరిగిన కార్యక్రమంలో ఠాకూర్ మాట్లాడుతూ సిఎఎ చట్టాన్ని వారంరోజుల్లోనే బెంగాల్‌లో అమలుచేస్తామని అన్నారు.

2019లో సిఎఎ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిమేతర వలసజీవులకు భారతీయ పౌరసత్వం కల్పించే వెసులుబాటును కూడా కల్పిస్తోంది. వీరిలో హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధమతస్తులు, పార్సీలు, క్రైస్తవులు వంటి వారుంటారు. బెంగాల్ ఇతర ఈశాన్యరాష్ట్రాలకు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి 2014 డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చిన వారికి భారతీయ పౌరసత్వం కల్పించాలని ఈ చట్టంలో నిర్దేశించారు. బిఎస్ఎఫ్ ఇప్పటికే సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్నవారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తోందన్న సమాచారంతో మమతా బెనర్జీ ఇలాంటికార్డులను తీసుకోవద్దని, ఇదంతా ఎన్నార్సీ ట్రాప్ అని హెచ్చరించారు. సరిహద్దుల్లో ఇలాంటి కార్డులు అసలు అంగీకరించవద్దని, చిక్కుల్లో పడతారని మమతా హెచ్చరించారు. గతంలో సరిహద్దు జిల్లా కూచ్‌బెహార్‌లో కూడా ఇదేపరిస్థితిపై మమతా హెచ్చరికలు జారీచేసారు. టిఎంసి పరిధిలోనే ఎన్నికల్లో పోటీచేస్తామని ప్రజలంతా ఇందుకోసం సహకరించాలని కోరారు. బెంగాల్ ప్రజల హక్కులకు సమిష్టిగా పోరాడేది ఒక్క టిఎంసీ మాత్రమేనని ఆమె స్పష్టంచేసారు.

# అమెరికాలోనే హెచ్-1బి వీసా రెన్యువల్



**వాషింగ్టన్,జనవరి 30:** హెచ్-1బి వీసాదారులు అమెరికాలోనే తమవీసాలను రెన్యువల్ చేసుకునేందుకు పైలట్ ప్రోగ్రామ్ వచ్చింది. రెన్యువల్ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విదేశీ వృత్తి నిపుణులు తమ హెచ్-1బి వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌కు బైడెన్ సర్కారు ఇటీవల పచ్చజెండా ఊపింది. తాజాగా ఇది అందుబాటులోకి వచ్చింది. అమెరికా కాలమానం ప్రకారం జనవరి 29 నుంచి ఈ పైలట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 20వేల వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేయనున్నారు. తొలిదశ ఈ అవకాశాన్ని కేవలం భారతీయులు, కెనడియన్లకు మాత్రమే కల్పించారు. ఐదు వారాల పాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుంది. ప్రతివారం 4వేలు చొప్పున వీసాలను రెన్యువల్ చేయనున్నారు. 2020 జనవరి 1 నుంచి 2023 ఏప్రిల్ 1 మధ్య మిషన్ కెనడా జారీ చేసిన వీసాలు, 2021 ఫిబ్రవరి 1 నుంచి 2021 సెప్టెంబర్ 30 మధ్య మిషన్ ఇండియా జారీచేసిన వీసాలను మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు వీలు కల్పించారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలను వినియోగిస్తున్న వారిలో భారతీయులే అధికం. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది. సాధారణంగా వీటి గడువు మూడేళ్లలో తీరిపోతుంది.

# 16 మంది లోక్‌సభ అభ్యర్థుల జాబితా ప్రకటించిన ఎస్పీ



**ఉత్తరప్రదేశ్, జనవరి 30:** రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేసే 16 మంది అభ్యర్థులను సమాజ్‌వాదీ పార్టీ మంగళవారం అధికారికంగా వెల్లడించింది. విపక్ష ఇండియా కూటమి కాంగ్రెషన కోసం 11 సీట్లు పక్కనపెడతామని ఎస్పీచీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించిన మరుసటి రోజే తమ ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. ఎస్పీ విడుదల చేసిన 16 మంది జాబితా పరిశీలిస్తే..మెయిన్‌పురి నుంచి అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్, రవిదాస్ మెహ్రోత్రా లక్నో నుంచి, షఫీకుర్ రెహ్మాన్ బర్ఖ్ సంభాల్ నుంచి బరిలో నిలుస్తారు. ఎస్పీ జాబితాలో 11 మంది ఓబీసీలు ఉండగా ఒక ముస్లిం, ఒకదళిత్, ఒక ఠాకూర్, ఒక టాండన్ అభ్యర్థి ఉండగా ఖత్రి వర్గాని చెందిన అభ్యర్థికి చోటు దక్కింది. 11 ఓబీలో నలుగురు కుర్మి యాదవవు, ముగ్గురు, ఇద్దరు సఖ్యా, నిషాద్ ఒకటి, పాల్ వర్గానికి చెందిన అభ్యర్థి ఒకరు. నీతీశ్‌కుమార్ ఎన్డీయేలో చేరడం, మమతా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తాననడం ఈనేపథ్యంలో ఎస్పీ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది.

# రాజ్యసభకు సత్నామ్ సింగ్ సంధూ


## నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, జనవరి 30:** పంజాబ్‌కు చెందిన విద్యావేత్త, చండీఘర్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు సత్నామ్ సింగ్ సంధూ రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు తెలుపుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం నోటిఫికేషన్ విడుదలచేసింది. పంజాబ్‌కు చెందిన ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో సత్నామ్ సింగ్ సంధూ జన్మించారు. చిన్నతనంలో చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన, తనలా ఎవరూ బాధలు అనుభవించకూడదని అప్పుడే నిర్ణయించుకున్నారు. ప్రపంచస్థాయి నైపుణ్యాలతో విద్యను అందించేందుకు 2001లో మొహాలీ ప్రాంతంలో చండీఘనఖ గ్రూప్ ఆఫ్ కాలేజీలను స్థాపించారు. ఆ తర్వాత 2012లో చండీఘర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. 2023 సంవత్సరానికిగానూ క్యూఎస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఈ విశ్వవిద్యాలయం చోటు దక్కించుకుంది. ఆసియాలోనే అత్యుత్తమ ప్రైవేటు వర్సిటీగా తొలి స్థానంగా నిలిచింది. ప్రస్తుతం ఈ వర్సిటీకి ఆయన ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశంలోనే ప్రముఖ విద్యావేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న సంధూ, ధాతృత్వంలోనూ ముందుంటారు. లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆర్థికసాయం చేస్తున్నారు. రెండు ఛారిటీ సంస్థలనుకూడా నిర్వహిస్తున్నారు. విద్యా రంగంలో ఆయన సేవలను గుర్తించి కేంద్రం ఆయనకు రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సభ్యత్వం కల్పించింది.

ఈ సందర్భంగా సంధూకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలియచేశారు. 'సత్నామ్‌జీ గొప్ప విద్యావేత్త. అట్టడుగు స్థాయి ప్రజలకు సేవ చేస్తూ సామాజిక కార్యకర్తగానూ గుర్తింపు తెచ్చుకున్నారు. దేశ సమైక్యత కోసం విస్తృతంగా పనిచేస్తున్నారు. ఆయనపార్లమెంటరీ ప్రయాణం ఉత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా' అని ప్రధాని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు పదేళ్లు జైలు!



**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు పదేళ్ల జైలు శిక్షపడింది. ఆయన సన్నిహితుడు షా మహ్మద్ ఖురేషీకి కూడా శిక్షపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ట్రయల్ కోర్టు విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు ఇటీవల నిలిపివేసింది. అయితే ఆ వెంటనే సైఫర్ కేసులో ఆయన అరెస్టయ్యారు. ప్రస్తుతం రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఈ కేసులో పాక్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ గతేడాది సెప్టెంబర్‌లో ఇమ్రాన్‌ఖాన్, ఖురేషీలపై ఛార్జిషీట్ సమర్పించింది. భద్రతా సమస్యల దృష్ట్యా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ జుల్కర్నైన్ జైల్లోనే ఇటీవల విచారణ చేపట్టారు. తాజాగా వారికి పదేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అమెరికాలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం మార్చి 2022లో ఓ కీలక అంశాన్ని పాక్‌కు చేరవేసినట్లు సమాచారం. పిటిఐ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అమెరికా నుంచి ముప్పు ఉందన్నది దాని సారాంశం. అదే యేడాది ఇమ్రాన్ ప్రధానిగా దిగిపోయే ముందు నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విదేశీ కుట్రకు ఆధారం ఇదిగోనంటూ కొన్ని పత్రాలు చేతితో పట్టుకొని చూపించారు. అమెరికాలోని పాక్ ఎంబసీ నుంచి వాటిని సేకరించినట్లు చెప్పారు.

దీంతో అఫీషియల్ సీక్రెట్స్ యాక్టును ఉల్లంఘించారనే అభియోగాలతో ఆయనతో పాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమ్మద్ ఖురేషీలపై కేసు నమోదయింది. ఈకేసులోనే వీరికి తాజాగా పదేళ్ల శిక్షపడింది. ఇప్పటి వరకు 150కేసులు నమోదైనట్లు అంచనా. తాజాగా అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులో ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు పదేళ్ల శిక్ష విధించింది. పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్, ఉపాధ్యక్షుడు ఖురేషికి శిక్షపడిన విషయాన్ని ఆ పార్టీ ధ్రువీకరించింది.

# 'ఇండియా' కూటమికి షాక్ చండీఘర్ మేయర్ పదవి బిజెపిదే

**చండిఘర్, జనవరి 30:** చండీఘర్ మేయర్ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. బిజెపి అభ్యర్థి మేయర్‌గా విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విపక్ష ఇండియా కూటమికి వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు తొలిపక్షంగా భావించిన చండీఘర్ మేయర్ పోరులో ఈ కూటమి ఓటమి పాలైంది. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మనోజ్ ఆన్కర్ విజయం సాధించారు. ఈ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ సర్దుబాటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మేయర్ పదవికీ ఆప్, డిప్యూటీ మేయర్ పదవు లకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను నిలబెట్టాయి. పంజాబ్, హరియాణా హైకోర్టు ఆదేశాల మేరకు నేడు పోలింగ్ నిర్వహించారు. భారీ భద్రత నడుమ జరిగిన ఈ ఎన్నికల్లో మేయర్ పదవి బీజేపీకి దక్కింది. అప్ అభ్యర్థి కులదీప్ కుమార్‌పై బీజేపీ నేత మనోజ్ సొన్కర్ విజయం సాధించారు.

# ఫిన్లాండ్ సమీపంలో పుతిన్ రహస్య నివాసం



## బహిర్గతం చేసిన డోసియర్ సెంటర్

**మాస్కో, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ రహస్య భవన విషయాలు లీకయ్యాయి. ఇన్వెస్టిగేటివ్ సంస్థ 'ది డోసియర్ సెంటర్' సంపాదించిన వివరాలను 'మాస్కో టైమ్స్' పత్రిక కథనంగా ప్రచురించింది. ఫిన్లాండ్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని రష్యా సరిహద్దుల్లో రిపబ్లిక్ ఆఫ్ కరేలీనాలో ఇది ఉంది. అక్కడి మర్జలహటి బే వద్ద ఉన్న ఈ సముదాయంలో మూడు అత్యాధునిక భవనాలు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో రెండు హెలిపాడ్లను కూడా నిర్మించారు. అత్యంత విలాసవంతమైన పడవలను నిలిపేలా ఏర్పాట్లు చేశారు. నాణ్యమైన గొడ్డు మాంసం కోసం అవసరమైన వ్యవస్థ ఉంది. మొత్తం చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఇది ఉన్నట్లు డ్రోన్ చిత్రీకరించిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఇంటి సమీపంలో జలపాతం కూడా ఉంది. ఈ ప్రదేశాన్ని లడోగా స్కెరీస్ నేషనల్ పార్క్ నుంచి అక్రమంగా దక్కించుకున్నారని డోసియర్ సెంటర్ చెబుతోంది. ఇక్కడ 24 గంటల పాటు గస్తీ కోసం కట్టుదట్టమైన భద్రతా ఏర్పాట్లున్నాయి. వీటిని తప్పించుకుని డ్రోన్‌తో ఎలా చిత్రీకరించారనేది మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఈ నిర్మాణం పుతిన్ ఆదేశాల మేరకు దాదాపు 10 యేళ్ల కిందటే మొదలైనట్లు రష్యా నాయకులు చెబుతుంటారు. రష్యా అధ్యక్షుడి విశ్రాంతి, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను చూసుకొనే వ్యాపారవేత్త యూరీ కోవల్చుక్ నెట్‌వర్క్‌లో ఈ ప్రాంతం ఓ భాగం. దీనికి సమీపంలోని హోటల్ అతడిదే. ఈ విశాలమైన నివాసానికి సమీపంలోని భవనం ప్రముఖ వ్యాపారవేత్త రోమన్ అబ్రమోవిచ్‌కు చెందినదిగా రష్యా ప్రాపర్టీ రిజిస్ట్రీ చెబుతోందని డోసియర్ సెంటర్ పేర్కొంది. ఈ ఇంటికి సమీపంలో చతురస్రాకారంలోని కట్టను రెండేళ్ల క్రితం గమనించారు. దీనిపై ఉన్న టైరు గుర్తుల ఆధారంగా అక్కడ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థను ఉంచినట్లు భావిస్తున్నారు. ఈ నివాసానికి పుతిన్ యేటా ఒకసారి వస్తుంటారని స్థానికులు చెప్పినట్లు వెల్లడించింది.

# అమెరికా అధ్యక్షుడి పన్ను సమాచారం లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు


**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని లీక్ చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఛార్లెస్ లిటిల్‌జాన్ అనే వ్యక్తిని ఈ కేసులో న్యాయస్థానం దోషిగా తేల్చింది. ది ఇంటర్నేషనల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)కు చెందిన కాంట్రాక్టులు నిర్వహించే సంస్థలో గతంలో నిందితుడు పనిచేశాడు. ఆ సమయంలో వేలాది మంది సంపన్నుల పన్ను రిటర్నుల సమాచారాన్ని తస్కరించాడు. ఇది ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటు చేసుకొంది. ఈ డేటాలో ఆయన పన్ను రిటర్నుల వివరాలు కూడా ఉన్నాయి. ఈ డిజిటల్ పత్రాలను రెండు వార్తా సంస్థలకు లీక్ చేశాడు. అనంతరం ఐఆర్ఎస్ తనకు ఇచ్చిన ల్యాప్‌టాప్ నుంచి వాటిని తొలగించి వాపస్ చేశాడు. ఈ చర్యను న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. అమెరికా దేశంపై దాడిగా దీనిని న్యాయమూర్తి అభివర్ణించారు. 'ఐఆర్ఎస్ చరిత్రలో అతిపెద్ద దోపిడీ చేసిన వ్యక్తి గురించి మేం మాట్లాడుతున్నాం. నువ్వు అమెరికా అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నావు. ఇది దేశ రాజ్యాంగంపై దాడి లాంటిది. ఇలాంటి చర్యలు మన దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం' అని అన్నారు. కేపిటల్ భవనంపై దాడులతో ఈ చర్యను న్యాయమూర్తి పోల్చారు. చట్టంలోని లోపాలను వాడుకొని పన్ను రికార్డులను అతడు అసహరించాడన్నారు. ఈ డేటాను ఐపాడ్‌లో భద్రపర్చి ఒక ప్రైవేట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడని న్యాయమూర్తి పేర్కొన్నారు. లిటిల్‌జాన్‌కు ఐదేళ్ల జైలు శిక్షను విధించారు. కోర్టు వద్ద దోషి మాట్లాడుతూ, తాను తప్పుడు నమ్మకాలతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నాడు.

# నాయవాదులు నల్ల బేలుల్నతో నిరసన భూ హక్కు చట్టం పై ధర్నా



నరసాపురం, జనవరి 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదులు మంగళవారం నాడు పట్టణంలో నల్ల బెలూన్లతో నిరసన ప్రదర్శన చేసారు..తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా నరసాపురం బార్ అసోసియేషన్ నాయకులు పోలిశెట్టి శ్రీ రఘురామారావు, పోలిశెట్టి సూరిబాబు, ఆర్.జి.కుమార్, నారిన శ్రీనివాసరావు, బి.ప్రగతి, దేవ రంజిత్ కుమార్, ఓసూరి జ్యోతి మాంగళ్య, కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కు చట్టం పూర్తిగా నల్ల చట్టం అని విమర్శించారు.. ఈ చట్టం భూ వివాదాలు తగ్గడం కాకుండా మరిన్ని తగాదాలు పెరుగుతాయన్నారు..ఈ చట్టం రాజ్యాంగ విరుద్దమైన చట్టమని వారు తెలిపారు.. గతంలో ప్రాధమిక హక్కుగా ఉన్న ఆస్తి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ హక్కు గా ఆర్టికల్ 300 ఎ లో పొందుపరిచారని వారు తెలిపారు... వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు తమ జీవనోపాధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా భూమిపై ఆధారపడి ఉన్నారన్నారు.. దీనికి అనుగుణంగా ప్రజలు తమ భూ యాజమాన్య హక్కులను ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ద్వారా ప్రజలు తమ ఆస్థి హక్కులను కాపాడుకుంటున్నారని వారు తెలిపారు..ఇప్పటికే రెవిన్యూ అధికారులు రాజకీయ ప్రలోభాలకు, ఆర్థిక ప్రలోభాలకు లొంగిపోయి ,రెవిన్యూ రికార్డు లలో భూమి వివరాల నమోదు విషయంలో అవకతవకలకు పాల్పడుతున్న ఉదాహరణలు చాలా ఉన్నాయని వారు పేర్కొన్నారు.. ఈ చట్టం ద్వారా రాజకీయ ప్రలోభాలు పెరిగి సామాన్య ప్రజల స్థిరాస్తులుకు సంబంధించిన హక్కులు దెబ్బ తినే విధంగా ఈ చట్ట నిబంధనలు ఉన్నాయన్నారు... ప్రజల రాజ్యాంగ ,చట్టబద్దమైన హక్కులను కాపాడేందుకు ఈ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు... ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇ.జె.దాసు, దొంగ నరసింహరాజు, మేడిది శ్రీమంత్, సోడదాసి శ్రీధర్, ఆకుల సుబ్రహ్మణ్యం, వై.నాయుడు, నక్కా కుమార్ రత్నం, మేడపాటి గంగాధర రెడ్డి, పుప్పాల వెంకట కృష్ణారావు, దొంగ సుభాష్ బాబు, కంభాల స్వర్ణ, కురెళ్ళ సోమశేఖర్, కామన బాల సత్యనారాయణ, కురెళ్ళ అన్నపూర్ణ, టి.కరుణానిధి, నిడుమోలు ఆనంద చక్రవర్తి, డి.ఛాముండేశ్వరి, కె.ఏసుబాబు, జె.సైమన్ విజయ్ కుమార్, ఉల్లంపర్తి సత్యనారాయణ, వనమాల శ్రీనివాసరావు, చేగొండి బాలాజీ, నక్కా ఆనంద్ బాబు, చెన్నూరి వెంకటేశ్వరరావు, బసవా నమశివాయ, కొల్లాబత్తుల శేఖర్, గోడి సత్యనారాయణ, నెక్కంటి క్రాంతి కుమార్, కొమ్ముల నారాయణ మూర్తి, గోరింకల వినోద్, గుంపుల సాగర్, కొప్పినీడి చిట్టి పద్మజ, రంపా పుల్లాజీ, గొల్లమందల సత్యనారాయణ, డి.వి.వి.జనార్ధన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద చట్టాన్ని నిరసిస్తూ నల్లబెలూన్లను న్యాయవాదులు ఎగుర వేసారు..





పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

# డ్వాక్రా మహిళలను భయపెడితే ఖబడ్దార్

## మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, జనవరి–30, ప్రభాతవార్త: ఆసరా పేరుతో పది రోజులపాటు డ్వాక్రా గ్రూపులను ఐదు వేల మంది మహిళలతో ఆసరా కార్యక్రమం కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే పార్టీ రంగులు వేసి డ్వాక్రా మహిళలను సి ఏ లతో భయపెట్టి తూర్పు పాలెం తరలిస్తున్నారని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ ఆరోపించారు. డ్వాక్రా సీఏ లకు ఐకెపి అధికారులకు ఖబడ్దార్ అంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆచంట మండలం పెదమల్లం కోడేరు గ్రామాల్లో ప్రజల వద్దకు పితాని పాదయాత్ర నిర్వహించారు. ప్రజలను కలసి తెలుగుదేశం పార్టీ జనసేన బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అడుగడుగునా మహిళలు యువకులు ఉద్యోగులు వ్యాపారులు నీరాజనాల పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమని మళ్లీ అవకాశం ఇవ్వాలంటూ స్థానిక ఎమ్మెల్యే రంగరాజు కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరిట ప్రజలను చేసి కుట్రలు చేస్తుందని ప్రజలను మాయ చేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. పెళ్లయిన వారికి సైతం పథకాల అమలు చేయాల్సి వస్తుందని, రేషన్ కార్డులు జారీ చేయకుండా నిలుపుదల చేశారని ఎద్దేవా చేశారు. గ్రామపంచాయతీ నిధులను మళ్లించి సర్పంచులను నిధులు లేకుండా చేశారన్నారు. దీంతో మూడు రోజులుగా కోడేరు గ్రామంలో మోటర్లు పని చేయక తాగునీటి సమస్య ఉత్పన్నమైందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. రేపటిలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వం అని ప్రజా సమస్యలన్నిటిని పరిష్కారానికి కృషి చేస్తన్నానారు.

# కొత్తగూడెం గ్రామంలో ఆవుదూడను చంపిన పులి

## చెట్టు ఎక్కిన రైతు





ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల చెక్కర్లు కొడుతున్న పులి అడుగుజాడలు జంతువులపై దాడులు జరిగాయి.దేవినేని వారి గూడెంలో జరిగిన ఘటనలో ఆవుపై పులి పంజా చారులు పులి అడుగుజాడలు ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు పులి తిరుగు ప్రయాణంలో ఉందని తె ల్చారు. అయితే మండలంలోని రామసింగవరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున పులి ఆవు దూడను హతమార్చింది. ఆవు దూడ అరుపులను విన్న రైతు పులి భయముతో చెట్టుపైకి ఎక్కి గ్రామస్తులకు ఫోన్ తో సమాచారం అందించగా గ్రామంలోని రైతులు గుంపులుగా వెళ్లి చూడగా పులి అప్పుడే కే హతమార్చిన ఆవు దూడ విడి భాగాలను వరిశీలించారు.





రామసింగవరం అడివిలోకి వెళ్లినట్లుగా గుర్తిస్తున్నారు. గ్రామంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గుంపులు గుంపులుగా కులాలకు వెళ్లాలని టాంటాం ద్వారా ప్రజలకు తెలియపరిచారు.


# మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గురవాయిగూడెంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో అర్చకులు ఉదయం ప్రాతః కాలార్చన, తోమాలసేవ, గోపూజ. నిత్య హెూమ, బలిహరణలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనమునకు అనుమతించారు. స్వామివారు ప్రత్యేక పూల అలంకారంలో దర్శనమిచ్చారు. మంగళవారం సందర్భముగా అధిక సంఖ్యలో భక్తులు, విచ్చేసి శ్రీస్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీస్వామివారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలను, అన్నప్రాసనలు, వాహన పూజలను నిర్వహించుకొన్నారు. శ్రీ స్వామి వారిని తెలంగాణా, అశ్వారావుపేట శాసనసభ్యులు జారా ఆదినారాయణ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం వారిని కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఈరోజు మద్యాహ్నం గం.1.00 ల. వరకు శ్రీసామివారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణ రూ.1,28,056/- లు సమకూరినది. సుమారు 800 మంది భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ జరుపబడినది. ఈరోజు ఆలయము వద్ద భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినారు. శ్రీస్వామివారి దర్శనముంకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహనకృష్ణ(బాబీ), కర్పూరం రవి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షురాలు శ్రీమతి నరిత విజయభాస్కర్ రెడ్డి మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# క్రీడలతో కీర్తి పతాకం ఎగురవేయాలి – ముదునూరి





నరసాపురం ప్రభాతవార్త : యువతీ యువకులు క్రీడలలో పాల్గొనడం వలన సమాజంలో మంచి క్రమశిక్షణ గుర్తింపు ను పొందుతారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుచున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన ఆటల పోటీలు సచివాలయాల స్థాయి నుండి మండల%శీ%, అర్బన్, నియోజకవర్గం స్థాయిలో ముగించుకుని జిల్లా స్థాయికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం స్థానిక వైన్ కళాశాల ప్రాంగణంలో బహుమతులు అందించే కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడీ, కోకో, ఆటలలో నియోజకవర్గం స్థాయిలలో గెలుపొందిన పురుషులు, స్త్రీలు, విభాగాలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను ఆర్డీవో ఎం అచ్యుత అంబారీష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డా: కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలలో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా, రాష్ట్రస్థాయిలో కుడా గెలుపొంది మన ప్రాంతానికి నరసాపురం నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు నిర్వహించిన ఈ క్రీడలలో నైపుణ్యం కలిగి వెలుగులోనికి రాని వారికి ఎంతో ఉపయోగకరంగా దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. యువతి యువకులను క్రీడల పట్ల ఆకర్షితులను చేయడం వారి జీవన విధానంలో మార్పు ను తీసుకురావడం వలన మంచి క్రమశిక్షణ గుర్తింపు పొందుతారని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న అవకాశమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఈ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు, క్రీడలు నిర్వహించిన వారికి, నియోజకవర్గ స్థాయిలో ఆడి గెలుపొందిన వారికి పేరు పేరునా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఓటమిని గెలుపును సమానంగా తీసుకుని క్రీడలలో పాల్గొన్న మన్న స్ఫూర్తి తో ముందుకు పోవాలని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా రాష్ట్రస్థాయిలో గెలుపొంది నరసాపురం పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులును తో ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, తాసిల్దార్లు ఎస్ ఎం పాజిల్, జి అనిత కుమారి, ఎంపీడీవోలు, ఎన్.వి.రమణారావు,యు. బాబ్జి రావు, కౌన్సిలర్లు సిర్ర కాంతమ్మ, సచివాలయం కన్వీనర్ గోరు సత్తిబాబు, సోమరాజు భరత్, మల్లాడి బుజ్జి, గొల్ల సుజిత, గ్రామ సర్పంచులు, ఎం పి టీ సీ లు, పి ఈ టీ లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముద్రబోయినకు టికెట్ ఇవ్వాల్సిందే

## – తెదేపాలో ఒక వర్గం డిమాండ్



చాట్రాయి, జనవరి 30, ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని నూజివీడు నియోజకవర్గం లో తూచా తప్పకుండా చేసి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలిచిన ముద్రబోయిన వెంకటేశ్వరరావుకే తెలుగుదేశం పార్టీ నూజివీడు టికెట్ ఇవ్వాలని చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీలో ఒక వర్గం డిమాండ్ చేసింది. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండుసార్లు ఓడిపోయినప్పటికీ వెనుకంజ వేయకుండా పార్టీని అంటిపెట్టుకోవటమే కాకుండా కార్యకర్తల్లో ఉత్సాహం తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేసిన వ్యక్తి ముద్రబోయిన అని చెప్పారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు, ఇంటింటికి తెలుగుదేశం, ఇదేం కర్మ, భవిష్యత్తుకు బాబు షూరిటీ ఇటువంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన నాయకుడు ముద్రబోయిన అని కొనియాడారు. అదేవిధంగా ఇటీవల బీసీ గర్జన పేరుతో నియోజకవర్గంలో అన్ని మండలాలలో ఘనంగా నిర్వహించారని అందువల్ల 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో నూజివీడు టికెట్టు ముద్రబోయినకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ విషయంపై సమగ్ర సర్వే నిర్వహించి ముద్రబోయిన కే టికెట్ ఇవ్వాలని తప్పకుండా గెలిపించి తీరుతామని హామీ ఇస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్ముల కొండలరావు, అంబటి చంటి, నక్క రాము, శ్రీరాముల సత్యనారాయణ, రాయవరపు పుల్లారావు, సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు : కలెక్టర్ వెంకటేష్

## -మాదకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణపై నిఘా నెట్ వర్క్ బలోపేతం చేయాలి

ప్రభాతవార్త–ఏలూరు : గంజాయి నియంత్రణలో నిఘా పెంచడంతోపాటు గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో–ఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సిఓఆర్డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. గంజాయి నియంత్రణ డ్రగ్స్ అక్రమ రవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా ఎన్ని కేసులు నమెదుచేసింది, ఎంత పరిణామం స్వాధీనం చేసుకుంది, పాత కొత్త కేసులకు సంబంధించి కోర్టుల్లో ఎన్ని విచారణకు వచ్చింది, జిల్లాలో పూర్తిస్థాయిలో గంజాయి నియంత్రణకు జిల్లా యంత్రాంగం తరపున ఏవిధమైన సహకారం అవసరమో తదుపరి నెలలో నిర్వహించే సమావేశం నాటికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రానున్న ఎన్నికల నేపద్యంలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పూర్తిస్థాయి నిఘా పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ గంజాయి రవాణా, సరఫరా, వినియోగం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి జిల్లామీదుగా రవాణా జరుగుతున్నదని దానిని అరికట్టేందుకు పూర్తి స్థాయి దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2022 నుండి ఇప్పటి వరకు 68 కేసులను నమోదుచేసి 254 మందిని అరెస్టుచేసినట్లు వివరించారు. అదే విధంగా 78 వాహనాలను స్వాదీన పరచుకోవడంతో పాటు 117 మంది వినియోగదారులను పట్టుకున్నట్లు చెప్పారు. కళాశాలలు తదితర విద్యాసంస్థల్లో గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, డిఇఓ పి. శ్యామ్ సుందర్, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ జె.బాలు, ఆర్టిసి డిఎం బి.వాణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు ఎస్ కె.వల్లి, సైకాలజిస్టు కె.సిహెచ్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.




# గాంధీజీ ఆశయాల ప్రకారం గ్రామాల అభివృద్ధి చెందాలి.



ఆగిరిపల్లి జనవరి 30 ప్రభాతవార్త. : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సర్పంచ్ చౌటపల్లి లక్ష్మీ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి ప్రసాద్, విక్టర్ బాబు, సచివాలయ సిబ్బంది నివాళులర్పించారు. లెప్రసీ డే పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



పెనుమంట్ర, జనవరి–30, ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్దాంతం గ్రామంలో కుడుపూడి మాణిక్యం అనే శతాధిక వృద్ధురాలు మంగళవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ఈవిడ వయస్సు 108 సంవత్సరాలు. ఈవిడకు10మంది సంతానం. ఇందులో నలుగురు కుమారులు, 6గురు కుమార్తెలున్నారు. ఈమెకు మనుమలు, మునిమనమలు సుమారు 165 మంది ఉన్నారు. ఈవిడ పిల్లలందరికీ కూడా వయస్సు 60 సంవత్సరాలు దాటింది. కాగా ఈవిడ జీవనశైలి గురించి కుటుంబ సభ్యులు చెబుతూ సాధారణంగా ఎప్పుడు వేళకు తిండి తినే అలవాటు ఉందని, ఎప్పుడు ఏ చిన్న అనారోగ్యము చేయలేదని, తన పనులన్నీ సొంతంగా తనే చేసుకుంటూ ఉంటుందని చెప్పారు. ఈవిడ భర్త 1996వ సంవత్సరంలో మరణించారు. మాణిక్యం మృతి చెందడంతో ఆ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. మాణిక్యం 106 సంవత్సరాలు నిండిన సందర్భంగా కుటుంబసభ్యులు అందరూ కలిసి గ్రూప్ ఫోటో తీసుకొని కుటుంబసభ్యులు ఆనందంగా గడపడం జరిగిందని తెలిపారు.

# మానవ తప్పిదాల వల్లే అధిక ప్రమాదాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మానవ తప్పిదాల వల్లే అధికంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రాజేష్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు ఆర్టీసీ భద్రతా మాసోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు, కండక్టర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రాజేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ఎక్కే ప్రజలను ఎంతో నేర్పుతో, ఓర్పుతో తమ గమ్యస్థానాలకు తీసుకువెళ్లే బాధ్యత ఆర్టీసి డ్రైవర్లపై ఉందన్నారు. మద్యం సేవించి బస్సు నడిపినా, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. స్థానిక డిపో మేనేజర్ పి.పి.వి.గంగాధర రావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆర్టీసి భద్రతా వారోత్సవాలు జరిగేవని, ఈ సంవత్సరం భద్రతా మాసోత్సవాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 95 శాతం రోడ్డు ప్రమాదాలు డ్రైవర్ల తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని అన్నారు. చాలా మంది ఆర్టీసి డ్రైవర్ లకు శారీరక, మానసిక ఒత్తిడి వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్యూటీ ఎక్కిన 10 గంటల తరవాతనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ డ్రైవర్ కి డ్యూటీ తర్వాత విశ్రాంతి అవసరమని, విశ్రాంతి లేకుండా డ్యూటీ చేయరాదని సూచించారు. మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని అన్నారు. 2024 – 2025 సంవత్సరంలో ప్రమాదాల శాతం సున్నా ఉండేలా కృషి చేయాలని కోరారు. అనంతరం సిఐ రాజేష్ ను డిపో మేనేజర్ గంగాధరరావు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.డిపో ఎ.ఎం.టి వరలక్ష్మి, మెకానికల్ ఫోర్మెన్ కేశవ కుమార్, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

జంగారెడ్డిగూడెం – (ప్రభాతవార్త) : జంగారెడ్డిగూడెం ఛత్రపతి శివాజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అర్థశాస్త్ర , కామర్స్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. ప్రసాద్ బాబు అధ్యక్షత యువతకు పరిశ్రమల స్థాపన అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ యువత విద్యతో పాటు అనేక రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. ఒక్కొక్కసారి మనం నేర్చుకున్న చిన్న పని జీవితంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్తుందన్నారు. ఈ రోజుల్లో పారిశ్రామిక రంగం అత్యున్నత ప్రాధాన్యత సంతరించుకుందని, విద్యార్థి దశ నుంచి పారిశ్రామిక రంగంపై అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ నాగేంద్ర గోపాల్ మాట్లాడుతూ చిన్న పరిశ్రమలకు లోన్స్ ఏవిధంగా వస్తాయి ? ఏ విధంగా అప్లికేషన్ పెట్టుకోవచ్చు అనేది వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ పి ఎమ్ ఈ జి పి పథకం గురించి లోన్ సబ్సిడీ ల గురించి లోన్ ల వివరాల గురించి వివరించారు. అర్థశాస్త్ర విభాగ అధిపతి కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ కార్యక్రమం అయినా చిన్న ఆశతో మొదలవుతుందని ఇక్కడ ఉన్న విద్యార్థులలో ఎవరికైనా అవసరం ఉన్నప్పుడు ఇలాంటి




పరిశ్రమల కేంద్రాలని ఆశ్రయించినట్లయితే వారు పరిశ్రమల స్థాపన పై అవగాహన కలిగిస్తారని అందుకని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.సిహెచ్ రమాదేవి మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలు తరచూ రావని వీటిని దృష్టిలో ఉంచుకుంటే అవసరమైనప్పుడు ఉపయోగించుకోవచ్చని అన్నారు. కళాశాల అర్థశాస్త్ర విభాగం నుంచి వి. హనుమంతరావు పొలిటికల్ సైన్స్ విభాగం నుంచి ఎమ్. శ్రీనివాసరావు, కామర్స్ విభాగం నుంచి కే వి వి శిరీష పాల్గొన్నారు. కళాశాల బి ఏ మరియు బి.కామ్ విద్యార్థులు పాల్గొన్నారు

## గాంధీ చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి : డిసిసి రాజనాల

ప్రభాతవార్త–ఏలూరు : జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి డిసిసి రాజనాల రామ్మోహన్రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌడ రంగబాబు, దండు బోయిన చంద్రశేఖర్, కోసూరి చంద్రకాంతమ్మ, ఏలూరు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నల్లగట్ల అనిల్, పచ్చిమళ్ళ రాజేష్, కెవిఎస్ ఎన్. మూర్తి,



డి.శివ, సుబ్బారావు, సిటీ కాంగ్రెస్ నాయకులు తేడా సత్యనారాయణ, ఎస్.బాబు ప్రసాద్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే సాంకేతికతపై అవగాహన కల్పిస్తున్నాం : జడ్పీ చైర్మన్

ప్రభాతవార్త–ఏలూరు : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లాలోని పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు, పదవ తరగతి విద్యార్థులకు విజయకేతనం పాఠ్య పుస్తకాలను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీపీ బత్తుల రత్నకుమారి అందజేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు కింది స్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందుచూపుతో ట్యాబ్లను అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాల ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ, ఇప్పటికే గత ఏడాది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంతో విలువైన బైజూస్ కంటెంట్తో కూడిన ట్యాబ్లను ఉచితంగా అందించిన జగన్ సర్కారు ఈ ఏడాది కూడా ట్యాబ్లను అందించి వారి అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించేందుకు విజయకేతనం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.



## బల్లిపాడు ఘటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి

అత్తిలి – జనవరి 30( ప్రభాత వార్త ):అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో నెంబర్ 2 ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటన చాలా బాధాకరం అని చిన్నారులకు ధైర్యం చెబుతూ దోషులను కఠినంగా శిక్షించాలని తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడాల్సి న పరిస్థితి ఉందని అన్నారు. స్కూల్లో పనిచేసిన హెడ్మాస్టర్ చిన్నారులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వారిని మానసికంగా బెదిరింపులకు గురిచేసి వారితోచేయకూడని, చెప్పకూడని పనులను చేయించడం దురదృష్టకరమని అన్నారు. ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి ఈ స్కూల్లో కనీసం భయం లేకుండా ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉండి %ఈ%టువంటి పనులు చేయడం సమాజమంతా కూడా జీర్ణించు కోలేనటువంటి పరిస్థితి ఉందని అన్నారు. నిన్న జరిగిన ఘటనపై నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు స్పందించలేదని అన్నారు . ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం ప్రచారానికి పరిమితం కాకుండా పిల్లల భద్రత గురించి



చర్యలు తీసుకోనే విధంగా ఆలోచన చేయాలని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనల ఆదినారాయణ, అత్తిలి పట్టణ పార్టీ అధ్యక్షులు పూతినీడి శ్రీనివాస్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోరిపల్లి హరి, బల్లిపాడు గ్రామ నాయకులు బాబ్జి, ముత్యాల నాగేశ్వరరావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దేశంలో బిజెపికి ఆదరణ పెరిగింది

మండవల్లి జనవరి 30 (ప్రబాతవార్త)భారతీయ జనతాపార్టీ కైకలూరు నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ కన్వీనర్ వేంపాటి విష్ణు రావు అధ్యక్షతన మండవల్లి మండలం లోకుమూడి గ్రామం లోని ఫంక్షన్ హాల్ లో జరిగింది.2024 పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికల సన్నాహక లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీ నారాయణ, ఏలూరు జిల్లా ఇంచార్జి ఏపీ ఆర్ చౌదరి, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, కో కన్వీనర్ కోటప్రోలు కృష్ణా రావు పాల్గొని మార్గదర్శనం చేశారు.కోడూరి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మరియు భారతీయ జనతాపార్టీ కి ఆదరణ పెరిగిందని 400 పార్లమెంట్ స్థానాలు సాధించే దిశగా పార్టీ అడుగులు వేస్తోందని,వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలు ద్వారా ఇప్పటి వరకు కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గా చెప్పుకుంటూ పబ్బం గడుపుతూ రాష్ట్రాభివృద్ధి ని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వ బండారం బట్టబయలు అయిందని, 500 సంవత్సరాల భారతీయుల కల అయోధ్య లో బాల రాముని ప్రతిష్ట జరిపించడం ద్వారా సాకారమైందని ఇది ప్రధాని నరేంద్ర మోడి వల్లనే సాధ్యమైందని ప్రజలందరూ బలంగా విశ్వశిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, భారతీయ జనతాపార్టీ మరియు నరేంద్ర మోడీ పట్ల పూర్తి విశ్వాసంతో కేంద్రం మరియు రాష్ట్రం లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు ప్రజలు అనుకూలంగా ఉన్నారని కార్యకర్తలు ఈ అవకాశాన్ని ఒడిసి పట్టుకుని రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడానికి ఇప్పటినుంచే సర్వ సన్నద్ధులు కావాలని , ప్రజలతో మమేకమై బిజెపి నేతృత్వంలోని




నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు మరియు ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ఇంటింటికీ తెలియజేసేవిధంగా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కీర్తి వెంకట రామ్ ప్రసాద్, సమయం ఏసు బాబు, కట్టా వీర రాఘవులు, నంబూరి విజయ నరసింహ రాజు, బండారు వెంకట రాజు,ఎస్.నాగలక్ష్మి, వేంద్ర నాగరాజు,వేంపాటి గోవింద చంద్రశేఖర్,కె.నాగరాజు,బండి దివాకర్,తానంకిసాయి, కాల్దరి సూర్య నారాయణ, పోలగాని మహాలక్ష్ముడు, సైదుఆనంద్ బాబు, షేక్ భాషా,బోడావుల రాజేష్,మీసాల సత్యనారాయణ , బోయిన బాలాజీ,భుజంగ నరసింహారావు,కోకా రమేష్ బాబు,లక్ష్మీ పతిరాజు,ఏసుపాదం, వేములవాడ సుబ్బారావు, బొల్లా శ్యామల రాజు, మేడిశెట్టి రమణ, తలారి శేషగిరిరావు,పెరువమాళ్ళ వెంకటేశ్వరరావు,సైదు రామకృష్ణ, బందా సత్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిలను వెంటనే వసూలు చేయండి

### డి ఎల్ పి ఓ సుందరి

చాట్రాయి, జనవరి 30, ప్రభాతవార్త : గ్రామపంచాయతీలో పేరుకుపోయిన ఇంటి పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాలని నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారి సుందరి అన్నారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో అభివృద్ధి జరగాలంటే ఇంటిపన్ను బకాయిలు ప్రతి ఒక్కరు చెల్లించే విధంగా ప్రజలకు తెలియ చెప్పాలనిఆమె వివరించారు. ఇంటి పన్నుపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా పంచాయతీ కార్యదర్శులు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా ఖర్చు చేయాలో



ముందుగానే ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్టేరులోబాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

పెనుమంట్ర, జనవరి–30, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు టిడిపి అధ్యక్షులు కోనాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముదుండి రాజేష్ బాబు, శ్రీను తదితర నాయకులు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో గురించి వివరించి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుపాల్గొన్నారు.



## ఉమర్ ఆలీషా రూరల్ ట్రస్ట్ చే కుట్టు శిక్షణ ప్రారంభం



అత్తిలి – జనవరి 30( ప్రభాత వార్త ):శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి వారి ఉమరాలిషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బల్లిపాడు గ్రామ ఆశ్రమ శాఖలో ఆదివారం కి చెందిన డాక్టర్ డి. పద్మావతి బల్లిపాడు గ్రామాన్ని దత్తత తీసుకుని స్త్రీ శిశు సంక్షేమం ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో కన్యాపూరానికి చెందిన కట్ట లక్ష్మి , కుట్టు శిక్షణ కేంద్ర సహాయకురాలుగా గౌసియా బేగం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో అందించనున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ డి. పద్మావతి మాట్లాడుతూ స్త్రీలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడు వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందని దానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకుని అందరూ ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి 120 మంది పాల్గొన్నారు. మొదటి బ్యాచ్ 35 మంది తో శిక్షణ ప్రారంభం కానుంది. ఉమరాలిషా ట్రస్ట్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండపాకలో బీజేపీ సమావేశం .

అత్తిలి – జనవరి 30( ప్రభాత వార్త ):భారతీయ జనతా పార్టీ తణుకు రూరల్ మండలం కమిటీ సమావేశం మండల అధ్యక్షులు దాసరి వెంకటస్వామి అధ్యక్షతన మండపాక వినాయకుని గుడి సమీపాన జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలు సేవలను గుర్తించి యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరు వెంకటరెడ్డి పాల్గొని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువమోర్చా కమిటీ ఏర్పాటు చేశారు. పల్లెకు పోదాం కార్యక్రమం పై సూచనలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, మండల కార్యదర్శి యాది గాని సుబ్బారావు , రాంబాబు ,సత్యనారాయణ , సర్వారాయుడు , సుధాకర్ , సుబ్బారావు పాల్గొన్నారు.

## యన్. యం. యం. ఎస్ కు హైస్కూల్ విద్యార్థి ఎంపిక.

అత్తిలి – జనవరి 30( ప్రభాత వార్త ): జాతీయ ప్రతిభ ఉపకార వేతన పథకం కు తణుకు పట్టణ జాస్తి సీతామహాలక్ష్మి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి కత్తుల యువల్ తేజ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని తోట వరలక్ష్మి తెలిపారు. 2023–24 ఏడాదికి సంబంధించి నిర్వహించిన పరీక్ష లో ఎంపికైన యువల్ తేజా ను పాఠశాల ప్రధానోపాధ్యాయిని తోట వరలక్ష్మి, తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ వై. సూర్యప్రభ, వైస్ చైర్మన్ కత్తుల జెస్



పాల్, పాఠశాల భోధనా సిబ్బంది, కమిటీ సభ్యులు అభినందించారు.

## డెంగ్యూ విష జ్వరాలు లక్షణాలు ఉన్న గదులలో స్ప్రే



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు గ్రామంలో డెంగ్యూ విష జ్వరాలు పీవర్లు లక్షణాలు ఉండటంతో నిడమర్రు గ్రామంలో పెద్ద నింద్రుకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రం డాక్టర్ భాగ్యశ్రీ మరియు సిబ్బంది ఏఎన్ఎం గ్రామములో డెంగ్యూ విష జ్వరాలు లక్షణాలు ఉన్న గదులలో స్ప్రే చేశారు ఇంటింటికి తిరిగి ఆరోగ్య పరిస్థితులను ఫీవర్ లక్షణాలు ఉన్న వారికి నీళ్లు కాసి చ ల్లరిన నీళ్లు తాగాలని గ్రామంలో ఎవరైనా జ్వరాల బారిన పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి తెలియజేయాలని వారు ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారని డాక్టర్ భాగ్యశ్రీ తెలిపారు పి. ఏ న్ కొలను ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి పి. కృపారావు మాట్లాడుతూ ప్రస్తుతానికి ఈ సీజన్లో వచ్చే వైరల్ ఫీవర్లు లేవని ఇప్పుడు మీకు జ్వరాలు డెంగ్యూ జ్వరాలు లక్షణాలు ఉంటే మీకు అందుబాటులో ఉన్న ఉపకేంద్రానికి తెలియజేస్తే వారు మీకు వెంటనే మీకు అందుబాటులోకి వస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో నిడమర్రు ఏఎన్ఎం. ఎం. సుశీల ఆరోగ్య కేంద్రం సూపర్నెంట్. %జీ%. మరియమ్మ ఎం ఎల్ హెచ్ పి. చిన్ని తల్లి ఆశ వర్కర్లు పిల్లా హరి కుమారి కంచం సుబ్బలక్ష్మి తీర్దాల కృష్ణకుమారి ఉన్నారు

# ఇరగవరం లో జయహో బిసి కార్యక్రమం .

అత్తిలి – జనవరి 30( ప్రభాత వార్త ): ఇరగవరం మండల జయహో బీసీ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్.దొమ్మేటి వెంకట సుధాకర్, రాష్ట్ర శెట్టి బలిజ ప్రధాన కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు , రాష్ట్ర బీసీ సెల్ ఉ పాధ్యక్షులు పాలవలస సీతారాం ,జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, ఉండి బీసీ సెల్ అధ్యక్షులు దొంగ కృష్ణ , తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ , ఇరగవరం మండల బీసీ నాయకులు వేంద్ర



నాగ , ఇరగవరం మండల బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రవాణా సమాచారాన్నిరైల్వే పోలీసులకుతెలియజేయండి

ప్రభాతవార్త–ఏలూరు : గంజాయి మాదకద్రవ్యాల రవాణా చేసే వారి సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించాలని రైల్వే ఎస్సై డి.నరసింహారావు ఆటో డ్రైవర్లకు సూచించారు. విజయవాడ రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు ఏలూరు రైల్వే ఎస్ఐ నరసింహారావు రైల్వే స్టేషన్ పరిధిలో గల ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం వంటి నిషేధిత వస్తువులు భారీగా ఆటోలో తీసుకు వచ్చి రైలులో ప్రయాణించేందుకు ప్రయత్నించే వ్యక్తుల సమాచారం రైల్వే పోలీసులకు అందించాలన్నారు. అదేవిధంగా రైలులో ప్రయాణికుల నుంచి బ్యాగులు, సెల్ ఫోన్లు, బంగారు నగలు, విలువైన వస్తువులు దొంగలించే వారి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియపరచాలని అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. రైల్వే ప్రయాణికులతో గౌరవంగా మెలగాలని ప్రతీ డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండడంతోపాటు సంబంధిత ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ ఆటోలో అందుబాటులో ఉంచాలని హెచ్చరించారు.



## బల్లిపాడు పాఠశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రవిప్రకాష్ .



**అత్తిలి - జనవరి 30( ప్రభాత వార్త ): బల్లిపాడు పాఠశాల లో ఉపాధ్యాయుడు నెప్రూ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై జిల్లా ఎస్పీ రవిప్రకాష్ విచారించారు. పాఠశాల వద్ద విద్యార్థుల తల్లితండ్రులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. .అయన వెంట డిఎస్పీ శరత్ రాజ్ కుమార్ ,రురల్ సిఐ జివివి నాగేశ్వరరావు , ఎస్ . ఐ. వి. రాంబాబు పాల్గొన్నారు .**



# ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి మాత్రమే ఇళ్ల స్థలాలు పట్టాలు అందజేసిన ఘనత దక్కుతుందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం భువనపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు వివిధ గ్రామాలకు చెందిన 26 మందికి ఇళ్ల పట్టాలు ను ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందజేయడం జరిగిందని చెప్పారు. స్థలమిచ్చి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం చేయూత నిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో పేదలు ఎటువంటి



లబ్ధి పొందలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాయిరాజ్ సంకు సత్య కుమార్ వేజ్జు వెంకటేశ్వరరావు నిడమర్రు సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 76వ వర్ధంతి

నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలం పెద్ద నింద్రకొలను గాంధీ భవనంలో ఉమ్మడి గోదావరి జిల్లా జిల్లా అధ్యక్షురాలు. సర్ల మృదుల . ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కార్యదర్శి సాగిరాజు జానకిరామరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ తుపాకి గుళ్ళకు బలి అవుతూ హే రామ్ అంటూ ప్రాణాలు విడిచిన మహాత్ముని మరణాన్ని జాతికి తెలియజేస్తూ ఆనాటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ భారతదేశపు దారి దీ పం ఆరిపోయిందనిఆన్నా రని అన్నారు



భారతీయులందరూ ఆయనను గుర్తు చేసుకుంటూ ఉంటారని అలాగే ఈ కార్యక్రమం సందర్భంగా వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేశారు అందులో గెలుపొందిన విజేతలకు సాలువా కప్పి సన్మానించారు పెద్దన్నంద్రకొలను జవహర్లాల్ నెహ్రూ పెద్ద నింద్రకొలను హై స్కూల్ బాల బాలికలు ఉపాధ్యాయులు మరియుగ్రామ పెద్దలు పచ్చమట్ల లక్ష్మీపతి రాజు వేగేసిన సుబ్బరాజు తన్నీరు పరమయ్య రుద్దరాజు బంగారు రాజు ముదునూరి వెంకట రాజు గాంధీజీ ఘన నివాళులు అర్పించారు

## పిఎంఇజిపి లబ్ధిదారుల ధరఖాస్తుల్లో లోటుపాట్లు లేకుండా అవగాహన పరచండి : కలెక్టర్

ప్రభాతవార్త–ఏలూరు : పిఎంఇజిపి లబ్ధిదారులు ఆయా పరిశ్రమల ఏర్పాటుకు చేసుకునే సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు, ధరఖాస్తుల్లో లోటుపాట్లు లేకుండా అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ హాలులో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , అందుకు తగిన విధంగా అధికారులు, బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి కింద పరిశ్రమల ఏర్పాటుకు డిఐసి, కెవిఐసి, కెవిఐవి ద్వారా బ్యాంకులకు సమర్పించే ధరఖాస్తుల్లో మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన రీతిలో చేసిన ధరఖాస్తులు, సరైన విధానంలో సమర్పించ్చని ధరఖాస్తులను, ఫీజిబిలిటి నివేదిక లల్లో కొన్నింటిని తన దృష్టికి తీసుకువస్తే వాటిలో కొన్నింటిని ఎంపికచేస్తామని వాటిని ఎంఎస్ఎంఇ శిక్షణా అవగాహన కార్యక్రమంలో లబ్దిదారులకు చూపించి వాటిలో వున్న వ్యత్సాలను చూపి వారికి అవగాహన పరచాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. లబ్దిదారులకు సంబందించిన 511 దరఖాస్తులను రుణాలు అందించేందుకు బ్యాంకర్లకు పంపించగా, వాటిలో 210 దరఖాస్తులను వివిధ కారణాలతో బ్యాంకర్లు తిరస్కరించడం, మరో 189 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై కలెక్టర్ స్పందిస్తూ దరఖాస్తులో ఏమైనా లోటుపాట్లు ఉంటె వాటిని సరిదిద్దుకునేలా ధరఖాస్తుదారులకు అవగాహన చేయాలన్నారు. అదేవిదంగా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయము చేసుకుని, లోటుపాట్లు సరిచేసి రుణాలు మంజూరు చేయాలనీ బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో పథకం ద్వారా 297 దరఖాస్తులు అందగా, వాటిలో 283 దరఖాస్తులు వివిధ శాఖల ద్వారా ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశించిన సమయంలోగా ఆమోదించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ కింద జిల్లాలోని 8 మంది ఎం ఎస్ఎంఈ, వైఎస్ఆర్ బడుగు వికాసం యూనిట్లకు 55.40 లక్షల రూపాయల వివిధ ప్రోత్సాహకాలను మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది. ప్రతి గ్రామ పంచాయితీలో యువ కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఇంతవరకు జిల్లాలో 547 గ్రామ పంచాయితీల్లో 7 వేల 550 మంది యువతను గుర్తించడం



జరిగిందన్నారు. వచ్చే సమావేశం నాటికి వీరందరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిపివోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 10 లేదా 10కి మించి మహిళా కార్మికులు ఉన్న పరిశ్రమల్లో పిల్లలకు పాలిచ్చే ప్రత్యేక గదులు, చైల్డ్ కేర్ గదులను ఏర్పాటుచేసే చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ విధంగా 110 పరిశ్రమలను గుర్తించగా వాటిలో ఇంతవరకు 73 చోట్ల ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారని మిగిలినవి వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటి ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి, డిపిఓ టి.శ్రీనివాస్ విశ్వనాథ్, ఉప రవాణా కమిషర్ శాంతి కుమారి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు, పరిశ్రమల అసోషియేషన్ ప్రతినిధి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలు నెరవేర్చడమే నేటి యువత బాధ్యత

### - జాతీయ కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలు ప్రారంభం




భీమవరం జనవరి 30 ప్రభాతవార్త : మహాత్ముని ఆశయాలు నెరవేర్చడమే నేటి యువత బాధ్యత అని భీమవరం ఎస్ టివో అల్లూరి రవివర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలను ప్రారంభించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులచే శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎస్ టివో రవివర్మ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ఆనాడే అంటరానితనం నిర్మూలనగా మహాత్మాగాంధీ సమాజంలో కుష్టు వ్యాధి వారికి సముచిత స్థానం ఇచ్చారని అన్నారు. డిఎన్నార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎం రఘుపతి రజుజ్ కెమిస్ట్రీ రిటైర్డ్ హెడ్ కే భూపతిరాజు మాట్లాడుతూ అహింసా శాంతి ఆయుధాలుగా మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వచ్చేనెల 13వ తేదీ వరకు ఈ పక్షోత్సవాలను నిర్వహిస్తామని, ప్రతి పాఠశాల, కళాశాలలో అవగాహన సదస్సులు శాంతి ర్యాలీలు చేపడతామని తెలిపారు. అనంతరం ప్రకాశం చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎస్ కే చాన్ భాషా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సురేష్, సత్యనారాయణ, పిప్పళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జంతువులను ఆదరించడం మానవత్వం



భీమవరం జనవరి 30 ప్రభాతవార్త : జంతువులను ఆదరించడం ప్రేమించడం మానవత్వమని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే మురళీ కృష్ణ అన్నారు. భీమవరం పశువుల ఆసుపత్రి అవరణలో జిల్లా పశు సంవర్ధక శాఖ, జిల్లా జంతు సంక్షేమ సంఘం అధ్వర్యంలో జంతు పరిరక్షణ పక్షోత్సవాలను నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ముగ జీవాలను హింసించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జాఫర్ హుస్సేన్, ఏడీ డాక్టర్ ఎ సత్యనారయణ లు మాట్లాడుతూ జంతు సంక్షేమ సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో గత 10 రోజులుగా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 3 పాఠశాలలో విద్యార్థులకు జంతు పరిరక్షణపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించామని తెలిపారు. అనంతరం ఎస్ పిసిఎ జిల్లా సభ్యులుగా నియమితులైన గంటా సుందర్ కుమార్ ను జిల్లా పశు సంవర్ధక శాఖ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కేసి రాజు, యేలేటి న్యూటన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రిడల్లో రాణించాలి :సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ



భీమవరం జనవరి 30 ప్రభాతవార్త విద్యార్థుల్లో క్రీడల్లో రాణిస్తే మంచి శారీరక శక్తితో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా మంచి ఉద్యోగాలు పొందవచ్చునని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి జి ఈశ్వరరావు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 10వ తేదీన జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని, గత 15 రోజులుగా జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీ ఎట్ క్రీడా పోటీలలో విజేతలైన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం సోమవారం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా మూడో సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థిని పి సత్య వేణి ఇంటర్ కాలేజ్ పోటీల్లో అథ్లెటిక్స్ లో సిల్వర్ మెడల్స్ సాధించడంతోపాటు జాతీయస్థాయి పోటీల్లో కూడా ఎంపికై ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కూడా పాల్గొని కళాశాలకు మంచి కీర్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ పోటీల్లో బి చైతన్య లహరి ఎం శ్యామల కే నవీన కూడా విజయం సాధించారని పేర్కొన్నారు. మెన్స్ అథ్లెటిక్ పోటీల్లో ఎస్ రవి నాయక్ బ్రాంజ్ మెడల్ సాధించారు అన్నారు. జేఎన్టీయూ కే తరఫున చెన్నైలో జరిగిన ఫుట్బాల్ పోటీల్లో కే జాన్ డేవిడ్ ప్రాతినిధ్యం వహించారు అదేవిధంగా పవర్ లిఫ్టింగ్ లో కే వెంకటేష్ సిల్వర్ మెడల్ సాధించారు అన్నారు. జెఎన్టి కే తరఫున సౌత్ జోన్ లో నెట్ బాల్ లో బి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ ఇంటర్ కాలేజీ తో పాటు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ లెవెల్ పోటీల్లో గత 15 రోజుల్లో తమ విద్యార్థులు పాల్గొని తమ కళాశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ జి సారిక తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ 15 వేలు గంటా ఆర్థిక సహాయం.

### - ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం మానవ ధర్మం.. త్రిమూర్తులు.



భీమవరం జనవరి 30 ప్రభాతవార్త : ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులు మిన్న అని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం మానవ ధర్మమని కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిడిపి బిసి సాధికారత కమిటీ డైరెక్టర్ ఘంటా త్రిమూర్తులు అన్నారు. అంతు చిక్కని రోగం (లివర్ క్యాన్సర్) తో బాధపడుతున్న భీమవరం 3వ వార్డుకు చెందిన కప్పిరి మనోహర్ కి గంటా త్రిమూర్తులు, నాగలక్ష్మి దంపతులు రూ 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే మనోహర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. ఆవిడకి కూడా గతంలో రూ 10 వేలు సహాయం అందించామని, మనోహర్ కులీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి వైద్యుల ఖర్చుల నిమిత్తం రూ 15 వేలు వారికి అందించామని తెలిపారు. ఇటువంటి వారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో గంటా నాగలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు మద్దుల రాము, మైలబత్తుల ఐజాక్ బాబు, చెల్లబోయిన సుబ్బారావు, బిసి సెల్ నాయకులు యలమంచిలి శ్రీను, కందుకూరి ప్రకాష్, కుమార్ నాగరాజు, కుమారి ముత్యాలమ్మ, గోగులమ్మ, తత్తురి అంజమ్మ, శ్రీలమ్మ, కందుకూరి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యం.

### ఎమ్మెల్యే వాసుబాబు




గణపవరం ప్రభాతవార్త జనవరి 30: గణపవరం మండలం అర్ధవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసి రుణం తీర్చుకోవాలని అన్నారు ప్రతి కుటుంబం వైసిపి ప్రభుత్వం వచ్చాక లబ్ధి పొందిందని అన్నారు పార్టీలు చూడకుండా కులం చూడకుండా మతం చూడకుండా కేవలం అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వాన్నిదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము) జెడ్పిటిసి సభ్యురాలు దేవరపు సోము లక్ష్మీ వైసీపీ మండల కన్వీనర్ దండు రాము రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి గణపవరం పట్టణ వైసీపీ అధ్యక్షుడు రొంగల శ్రీను మండలంలో సర్పంచ్ లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి



పోడూరు, జనవరి-30, ప్రభాతవార్త: దళితులకు వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను అమలు చేయాలని టిడిపి, జనసేన ఎస్సీ నాయకులు డిమాండ్ చేశారు. పోడూరు మండలంలోని వద్దిపర్రు, రావిపాడు గ్రామాల్లోని ఎస్సీ వాడల్లో జరిగిన ఇంటింటి ప్రచారంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో దళితులు అన్ని విధాలుగా అన్యాయానికి గురయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా జగన్ కు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. రాబోయే టిడిపి, జనసేన ప్రజా ప్రభుత్వానికి దళితులు అండగా నిలవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లమెల్లి వెంకటరావు, కొండేటి నరేష్, కండెల్లి శ్రీను, వడ్లపాటి మోహనరంగా, వడ్లపాటి రాజేంద్ర, శీలం శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పళ్లెం వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు

## జంగారెడ్డిగూడెంలో ఉచిత మెగా డెంటల్ వైద్య శిబిరం




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం అపోలో విద్యాసంస్థల లయోల క్యాంపస్ నందు క్యాంపస్ నందు చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా డెంటల్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ చిన్నతనం నుండి దంత సమస్యలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలను విద్యార్థులకు, తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. హైకోర్టు అడ్వకేట్, అపోలో విద్యాసంస్థల చైర్ పర్సన్ ఆర్ శ్రీవిద్య మాట్లాడుతూ పిల్లల కు దంత సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు చెప్పవలసిన అవసరం తల్లి తండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇన్చార్జి జీవన్, జవేరియ, ఉపాధ్యాయులు ,అధిక సంఖ్యలో ప్రజలు , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రామరాజు



ఉండి. జనవరి30. ప్రభాత వార్త : ఇంటింటికి తెలుగుదేశం ఇంటింటికి మన రాంబాబు కార్యక్రమం ద్వారా 1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే మంతెన రామరాజు కార్యకర్తలు ,నాయకులు, మధ్య మంగళవారం కేక్ కట్ చేశారు. కేకును పలువురికి అందించారు. రామరాజును కార్యకర్తలు నాయకులు దుస్సాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం, ఇంటింటికి మన రాంబాబు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అనేక సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. సమస్యలు స్పందించి పరిష్కరించడం కూడా జరిగిందని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరు అవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఇరింకి సత్యనారాయణ, కాగిత బుజ్జి ,గంధం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న భారత దేశ గ్రామీణ బంద్



వేలేరుపాడు:జనవరి 30 ప్రభాత వార్త : ఫిబ్రవరి న 16 జరగబోయే భారత గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలనీ సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కమిటీ చాగరపల్లి గ్రామం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ కార్యదర్శి ఎస్కె గౌస్ మాట్లాడుతూ మూడు విప్లవ పార్టీల ఐక్యత గా 14 రాష్ట్రాల పార్టీలు కలయికగా మార్చ్ 3,4,5 న జరిగే బహిరంగ సభకు పురుషులు, స్త్రీలు ఎరుపు రంగు వస్త్రాలతో సభలో పాల్గొవాలని అన్నారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరిగే బందులో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కట్టం వీరాస్వామి, చిచ్చడి రాజులు, కామరాజు, శాంతమ్మ, షేక్ హుస్సేన్, ఆదినారాయణ, ఎస్కె మున్ని, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### - తోట సీతారామలక్ష్మి.




భీమవరం జనవరి 30 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం నమోదు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో జగన్ ప్రభుత్వం నమోదు చేసిన అక్రమకేసు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలిందని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం టిడిపి జిల్లా కార్యాలయంలో టీడీపీ లీగల్ సెల్ నాయకులతో తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో జగన్ కు కంగారు మొదలై ఢిల్లీ ప్రయాణానికి సిద్ధమవుతున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను అరాచకాలను అవినీతిపై తెదేపా జనసేన పార్టీలు ప్రజలలోకి తీసుకెళ్లి పోరాటం చేస్తున్నందున రెండుపార్టీల నాయకులపై కక్ష కట్టిన జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజల దృష్టిని మళ్లించాలనుకోవడం అవివేకమన్నారు. వైసిపి వ్యవహారం నచ్చక సొంతపార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు నాయకులు తీవ్ర అసంతృప్తితో వరుసుగా వైసీపీకు రాజీనామాలుచేసి బయటకు వస్తున్నారన్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను టిడిపి అధినేత చంద్రబాబు రా కదలిరా బహిరంగసభల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారని రా కదలిరా సభల విజయవంతంతో తెలుగుదేశంపార్టీ పట్ల ప్రజలు సానుకూలంతో ఉన్నారని రానున్న ఎన్నికలలో తెదేపా జనసేన అభ్యర్థుల గెలవడం ఖాయమని వైసిపి ఘోర ఓటమితో జగన్ ఇంటికి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయం బ్రతికి ఉందనడానికి న్యాయస్థానాలు నిదర్శనమని చంద్రబాబుపై పెట్టిన అన్ని అక్రమ కేసులనుండి నిజాయితీతో బయటపడతారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి లీగల్ అధ్యక్షుడు నీలాతి రమేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానాలు అనేకసార్లు మొట్టికాయలు వేసిన మొండి వైఖరితో ముందుకు వెళుతున్నారని చంద్రబాబు నీతి నిజాయితీల గురించి ప్రతి ఒక్కరికి తెలుసునని చంద్రబాబుకు బేయిలు రద్దు చేయాలని కోర్టుకెళ్తున్న జగన్ తన చిన్నానను చంపిన ముద్దాయిల బెయిలు రద్దు చేయమని ఎందుకు పిటీషన్లు వేయడం లేదని ప్రశ్నించారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుపై జగన్ సర్కార్ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసు బెయిలు రద్దు చేయాలని పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టి వేసినందున వైసీపీ కాక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని కోరారు. ఈసమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి లిగల్ సెల్ అధ్యక్షుడు నీలాతి రమేష్ పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు జిల్లా గౌడ సాధికార సమితి కన్వీనర్ వీరమల్లు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి ఈవీఎంలపై అవగాహన సదస్సులు

పోడూరు, జనవరి-30, ప్రభాతవార్త:మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుండి ఫిబ్రవరి-03వ తేదీ వరకు రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల పనితీరుపై ఓటర్లకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక తహసిల్దారు ఆర్ వి కృష్ణారావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులకు సంబంధిత సిబ్బంది విధిగా హాజరుకావాలని కోరారు.

## గ్రామాలకు రక్షిత మంచినీరు అందించటమే లక్ష్యం..



ఉండి. జనవరి30. ప్రభాత వార్త: గ్రామాలకు రక్షిత మంచినీరు అందించడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని అందుకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఉండి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహ రాజు అన్నారు. మండల పరిధిలోని పాందువ్వ గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకానికి నరసింహరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం నరసింహరాజు మాట్లాడుతూ జల్ జీవన్ పథకం ద్వారా రూ 81 లక్షల రూపాయలతో 62 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ఓహెచ్ఎస్ఆర్, పైప్లైన్ విస్తీర్ణ, మైక్రో ఫిల్టర్ పనులు గ్రామంలో చేపడుతున్నామన్నారు., పనులు పూర్తయితే త్రాగునీటి సమస్య తల ఎత్తదన్నారు.,ఇది మంచినీటిని శుద్ధి చేయటంలో ఉపయోగపడుతుందని నరసింహరాజు అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఈ పథకం ఒకటని, ఏ ఒక్కరికి కూడా తాగునీటి సమస్య తలెత్తకూడదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్మన్నారు. ఆయన ఆదేశానుసారం ఇప్పటికే నియోజకవర్గంలో పలుచోట్ల జల్ జీవన్ మిషన్ పథకం కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆయన అన్నారు. రానున్న రోజుల్లో జగన్ మోహన్ రెడ్డినీ గెలిపించుకోవడం వలన గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు మనం చూడబోతున్నామని పివియల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇంధుకూరి శ్రీహరి నారాయణ రాజు,గ్రామ అధ్యక్షులు అల్లూరి వెంకటరామరాజు (రాంబాబు), నాయకులు సుందర్ కుమార్,సుబ్బరాజు, దెందుకూరి నరసింహరాజు,ఉండి నియోజక వర్గ బీసీ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ అరివెల్లి బలరాముడు, కంద్రిగ రాంబాబు,దవిలి నాగేశ్వర రావు,గొంతే హరీష్,సొడదాసి శ్రీనివాస్,గాథల వెంకన్న, దవిలి అప్పన్న,మహేష్, గొల్లపల్లి రాంబాబు, పెద్ద శివతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం...



ఉండి. జనవరి30. ప్రభాత వార్త : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గంట శ్రీలత వారి కుటుంబ సభ్యులు ఉప్పులూరు నివాసం ఉంటున్నారు. శ్రీలత కుటుంబం కూలినాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలోని సామాన్లంతా కాలీ బూడిదయ్యాయి. కుటుంబీకులు కట్టుబట్టలతో బయటపడ్డారు. సంఘటన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు, టిడిపి కార్యకర్తలు, నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బియ్యం, వస్తు, ధన, రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయ సహకారాలు అందేలా చూస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు నష్టం విలువ లక్ష ఇరవై వేలుగా అంచనా వేసినట్లు స్థానికుల సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ నాయకులు లోకం సుబ్బారావు, ఎర్ర కేశవరావు, వరసాల దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా మన్నించు



గణపవరం ప్రభాతవార్త జనవరి 30: మహాత్మా మన్నించు గణపవరం సెంటర్లో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహాన్ని అందరూ మర్చిపోయారు జనవరి 30 గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీజీని స్మరించే వారు లేకుండా పోయారు ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహానికి గతంలో ఆర్యవైశ్య సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు ఎంతో అటాహసంగా గాంధీ జయంతిని గాంధీజీ వర్ధంతిని జరిపేవారు గత సంవత్సరం కాలంగా ఈ విగ్రహాలని పట్టించుకోవడం గాని గాంధీజీని స్మరించే నాయకులు గాని ఎవరూ లేకపోవడం విడ్డూరంగా ఉంది ఎంతో అట్టహాసంగా నిర్మించిన గాంధీజీ విగ్రహం ఈరోజు ఎవరు పట్టించుకోని స్థితికి చేరింది వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సభ్యులు ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన గాంధీజీ పొట్టి శ్రీరాములు విగ్రహం విగ్రహాలు గాని మిగిలిపోయాయి గాంధీ జయంతికి గాని గాంధీ వర్ధంతి గాని పొట్టి శ్రీరాములు జయంతికి గాని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు గాని ఈ నాయకుల్ని మర్చిపోయారు ప్రతి చోట గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేయటం నివాళులర్పించడం జరుగుతుంది కానీ గణపవరంలో మాత్రం ఆ సంస్కృతి లేదు మన జాతిపిత మహాత్మా గాంధీ ని మరిచిపోవడం చాలా విచారకరం

## ప్రజా ఆరోగ్యం గాలికి..! మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, జనవరి-30, ప్రభాతవార్త: ఆచంట గ్రామంలో మూడు రోజుల క్రితం డెంగ్యూతో 34 సంవత్సరాల యువకుడు మృతి చెందాడం బాధాకరమని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సర్పంచ్ భర్త అధికారులను పక్కదారి పట్టించారని పితాని అన్నారు. విశాఖపట్నంలో డెంగ్యూ బారిన పడి మృతి చెందినట్లు చెప్పారని, అయితే వాస్తవానికి మూడు సంవత్సరాల నుండి వర్క్ ఫర్ హెూమ్ చేస్తూ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆచంటలోనే ఉంటూ డెంగ్యూ బారిన పడి మృతి చెందాడని అన్నారు. వార్తాపత్రికల్లోనూ టీవీల్లోనూ రాకుండా స్థానిక నాయకులు అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి స్థానిక శాసనసభ్యుడు ప్రజల ఆరోగ్యతో చెలగాటమాడుతున్నాడని విమర్శించారు. అధికారులు తక్షణమే పారిశుద్ధ్యం మెరుగుపరచాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కోరారు. కోడేరు వైసిపి నుండి ఏడుగురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు దిగమర్తి సూర్యకుమారి, టిడిపి మండల అధ్యక్షుడు కేత మీరయ్య, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, వైస్ ఎంపీపీ యర్రగొప్పుల నాగరాజు కోడేరు టిడిపి అధ్యక్షుడు కోట బులిమారియ్య టిడిపి ఆచంట నియోజకవర్గం పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు మాజీ సర్పంచ్ పెచ్చేటి సుబ్రహ్మణ్యం గణేశుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే



పోడూరు, జనవరి-30, ప్రభాతవార్త: మహిళలకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్పష్టంచేశారు. పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో మొదటి రోజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆచంట నియోజవర్గం లో నాలుగు మండలాల నుంచి సుమారు 5000 మంది పాల్గొన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు భోజనం పెట్టి చీర అందించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధిలో పాల్పంచుకుంటానని డ్వాక్రా అక్కచెల్లెళ్లకు హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ మాయ మాటలతో మోసంచేసేందుకు వస్తున్న టీడీపీ నాయకులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు కర్రి సుభాషిణి, గుంటూరి పెద్దిరాజు,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లే లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల విరబ్రహ్మం, సర్పంచ్ లు గుబ్బల ఉషా రాణి, యిళ్ల లక్ష్మి చంద్రిక, గుడాల శిరీష, చుట్టుగొళ్ళ పూర్ణిమ, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏఎంసి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



పాలకొల్లు( పోడూరు), జనవరి-30, ప్రభాతవార్త:పాలకొల్లు ఏఎంసి నూతన కార్యవర్గ సభ్యులుగా నియామకమైన చైర్మన్ సాల దేవి నరసయ్య, వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు లు మంగళవారం లాంచనాప్రాయంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతు మార్కెటింగ్ కమిటీకి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అభివృద్ధి చైర్మన్ సిహెచ్ గణపతి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌లో పడి విద్యార్థి మృతి

- సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పరిపాలన అధికారి కార్యాలయం ఎదుట ధర్నా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం స్విమ్మింగ్ పూల్లో ప్రమాదవశాత్తు పడి అగ్రహారంకు చెందిన విద్యార్థి మృతి చెందాడు. మంగళవారం స్థానిక అగ్రహారంలో శ్రీ కృష్ణదేవరాయ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న అగ్రహారంకు చెందిన సాయి రోహిత్ (7) స్థానిక బాలయోగి స్టేడియం పరిధిలో ఉన్న స్విమ్మింగ్ పూల్లో పడిపోవడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మార్చురీకి తరలించారు. సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపణల నేపథ్యంలో ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు అధిక సంఖ్యలో యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిరావడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం అక్కడ నుంచి స్థానిక పరిపాలనాధికారి ఆఫీసుకు తరలివచ్చి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిసి కెమెరాలు రికార్డులను పరిశీలించాలని కోరారు. సరియైన సెక్యూరిటీ ఏర్పాట్లు లేకపోవడం తదితర వాటి వల్ల అదేవిధంగా స్టేడియం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి చెందాడని తక్షణం సిబ్బందిపై సస్పెన్షన్ విధించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని వారు నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పరిపాలనాధికారి మునిస్వామి పుదుచ్చేరి ముఖ్యమంత్రి కార్యాలయానికి పరిస్థితిని వివరించారు. దీంతో బాలుడి కుటుం బానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీంతో బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

బాలుడికి తల్లి, తండ్రి, సోదరుడు ఉన్నారు. పరిపాలన అధికారి మునిస్వామి బాలుడు చనిపోయిన ప్రదేశం అయిన స్విమ్మింగ్ పూల్‌ని పరిశీలించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రత్యేక హోదా ఇవ్వండి



- ప్రధానికి బహిరంగ లేఖ రాసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంను అనుసరించి రాష్ట్ర బాగు,భవిష్యత్తు కోసం రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇవ్వాలని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖను రాసారు.విజయవాడలో పీసీసీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో షర్మిల పాల్గొన్నారు.ఈ కార్యాయలంలో ఏపీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ సమావేశంలోను ఆమె పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు,జగన్ ప్రభుత్వాల విభజన చట్టం -2104ను అనుసరించి రాష్ట్రానికి సంబంధించి ఒక్క వాగ్దానాన్ని సైతం కేంద్రం అమలు చేసే దిశలో వత్తిడి చేయలేదన్నారు.నాటి కాంగ్రెస్ చట్టాలను అమలు చేయాలని కోరుతూ ప్రధాని మోడీకి లేఖ రాసామన్నారు.ఈ లేఖ పత్రులను ఆమె మీడియాకు విడుదల చేసారు.లేఖలో రాష్ట్రాన్ని ఆదుకునే బాధ్యత కేంద్రానిదేని ప్రధానికి గుర్తు చేసారు.ఆ రోజున తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఒక చారిత్రాత్మక అవసరంగా గుర్తిస్తూనే ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని నిర్ణయించిందన్నారు.అటు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం కుడా ఎన్నో వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంలో రూపొందించిందన్నారు.10 సంవత్సరాల తరువాత ప్రజలను తీవ్ర నైరాశ్యలోకి తోసేస్తూ అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రత్యేక హోదా,. పోలవరం ప్రాజె క్టుకు జాతీయ హోదా ఈ అత్యంత ప్రముఖమైన వాగ్దానాలు,సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా నాటి ప్రధాని ఇచ్చిన హామీని తదుపరి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు.దీని వలన ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రంగాల్లో తీవ్ర నష్టం కలిగింది.దుగ్గరాజపట్టణం పోర్టు రాలేదు,వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ అమలు కాలేదు.విశాఖలో ప్రత్యేక రైల్వే జోన్ ఇంకా ఆచరణలోకి రాలేదు. కలహండి-బలంగీర్,బుందేల్‌ఖడ్ తరహాలో రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉంద న్నారు. వైజాగ్:- చెన్నయి పారిశ్రామిక కారిడార్ నిర్మించాల్సి ఉందన్నారు, కొత్త రాజధాని నిర్మాణానికి మద్దతు ఇవ్వాలన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్ర పునరాలోచన చేయాలన్నారు.ఈ అంశాలన్నింటిని పార్లమెంట్‌లో రాష్ట్రపతి చేసే ప్రసంగపాఠంలో పొందు పర్చాలన్నారు.

## అబద్ధాలు, మోసం, కుట్ర, కుటిలత్వం ఇదేనా చంద్రబాబు మీకు తెలిసింది!

### ఇచ్చిన హామీలు నెరవేర్చిన జగన్‌పై విమర్శలా! ఎవరో రాసిచ్చిందది చదివి మాపై ఆరోపణలా ! చంద్రబాబుపై ధ్వజమెత్తిన మంత్రి వేణు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** కుట్ర, కుతంత్రం, కుటిలత్వం, మోసం, అబద్దాలకు చంద్రబాబు కేరాఫ్ అని జిల్లా ఇంచార్జి నుంచి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ధ్వజమెత్తారు. ఇంకా అబద్దాలతో నెట్టుకొద్దామని చూస్తున్నాడని విమర్శించారు. స్థానిక ఏవి అప్పారావు రోడ్డు శ్రీనివాస నగర్‌లోని తన కార్యాలయంలో మంత్రి వేణు మంగళవారం మద్యాహ్నం ఎమ్మెల్యే రాజాతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ సత్యమేవ జయతే అంటూ అహింసా వాదంతో ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని అయితే చంద్రబాబు అందుకు భిన్నంగా అసత్యమేవ జయతే అంటూ అబద్దాలను వల్లి వేస్తున్నారని మంత్రి వేణు విమర్శించారు. సోమవారం కాతేరులో జరిగిన తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభలో పెత్తందారులు, పేదలు అంటే చంద్రబాబు గొప్పగా నీతులు చెప్పారని, అయితే ఆ సభలో నీడ పట్టున చంద్రబాబు ఉంటే, ప్రజలు ఎండలో మగ్గారని, దీనిని బట్టి పెత్తందారులు ఎవరో అందరికీ అర్థమైందని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, పైగా ఆయన ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు. చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌కి దక్కుతుందని అందుకే జగన్ పట్ల ప్రజలకు విశ్వాసం ఏర్పడిందని మంత్రి వేణు చెప్పారు. అబద్దానికి చంద్రబాబు, నిజానికి జగన్ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆ నిజంపై నిందలు మోపేలా చంద్రబాబు చేసిన ప్రయత్నం ఫలించబోదని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరైనా సరే అధికారంలోకి రావడం కోసమే పార్టీ పెడతారని అలాంటిది ఎవర్నో అధికారంలోకి తీసుకురావడానికి పవన్ కళ్యాణ్ ప్రయత్నించడం శోచనీయమన్నారు. ఏ పార్టీ అయినా పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తుందని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని మంత్రి వేణు గుర్తు చేశారు. అలాంటిది వివిధ పథకాల ద్వారా పేదలకు సాయం అందిస్తున్న జగన్మోహనరెడ్డిని ఓడించాలని పవన్ కళ్యాణ్ అనడం, అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా అమలు చేయలేదని మంత్రి వేణు పేర్కొంటూ హామీలు అమలు చేసి, పేదలకు న్యాయం చేస్తున్న జగన్‌ని ఓడిస్తాననడం ఎంతవరకు న్యాయమో విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. చంద్రబాబు విద్యార్థులను, యువతను, మహిళలను, చివరకు వృద్దులను సైతం మోసం చేశాడని మంత్రి వేణు విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌ని సైకో అని విమర్శిస్తూ చంద్రబాబు సైకోలా ప్రవర్తిస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు.జగన్ చేస్తున్న మంచి పనులు చూసి నిద్రపట్టక మత్తు సేవించి మాట్లాడుతున్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం కంటే తన కొడుకు సన్ క్షేమమే ముఖ్యం అన్నారు. చంద్రబాబుతో పొత్తుల విషయంలో పవన్ కళ్యాణ్ మరోసారి ఆలోచించాలన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలను కూడా అమలు చేయలేదన్నారు.

## ఇండిగో విమానంలో సాంకేతికలోపం, పైలట్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**గన్నవరం, జనవరి 30, ప్రభాతవార్త :** గన్నవరం విమానాశ్రయంలో ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అటు ప్రయాణికులు, ఇటు విమానాశ్రయ సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. మంగళవారం మద్యాహ్నం హైదరాబాద్ నుండి ప్రయాణికులతో ఇండిగో విమానం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. విమానం ల్యాండింగ్‌కు ఏటిసి అనుమతి ఇవ్వటంతో పైలెట్‌లు విమానాన్ని ల్యాండింగ్ చేసే ందుకు ప్రయత్నించారు. ఈసమయంలో విమానం చక్రాలు బయటకు రాకపోవటంతో వెంటనే అప్రమత్తమైన పైలెట్ ఏటిసికి సమాచారం ఇచ్చి ల్యాడింగ్ చేయకుండా గాల్లోనే కొద్దిసేపు చక్కర్లుకొట్టారు. అనంతరం విమానం చక్రాలు బయటకు రావటంతో గన్నవరంలో క్షేమంగా ల్యాండింగ్ చేయటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా ఇదే విమానంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఉండటంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విమానం క్షేమంగా ల్యాండ్ అవ్వటంతో టిడిపి శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : నారా భువనేశ్వరి



**మార్టూరు, జనవరి 30 ప్రభాతవార్త** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి జైలు పాలు చేసిన నేపథ్యంలో తట్టుకోలేక గుండెలు అగి మరణించిన వారికి కుటుంబాలను చంద్రబాబునాయుడు సతీమణి నారా భవనేశ్వరి మంగళవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పర్చూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా భవనేశ్వరి ముందుగా చిననందిపాడు గ్రామానికి చెందిన మువ్వా సింగారావు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి తమవంతు సాయంగా రూ.3లక్షల ఆర్థిక సాయం చేశారు. యద్దనపూడి గ్రామానికి చెందిన తెదేపా అభిమాని టెక్కెం నాగేశ్వరరావు మృతి చెందారు. నారా భవనేశ్వరి యద్దనపూడి గ్రామానికి చేరుకొని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చురు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబ సభ్యులకు రూ.3లక్షల ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో బాధ్యతగా వ్యవహరించాలి

### ఇబిసి నేస్తం కింద పేద అగ్రవర్ణ మహిళలకు యేడాదికి రూ.15వేలు ఇస్తున్నాం



**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:**క్షేత్ర స్థాయి నుంచి సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో అన్ని స్థాయిల ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులరు ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్నారు.తనకు ఓటు వేయని వారికి ఈ పథకాలు అందాలన్నారు.జగనన్న మనకు ఓటు వేయకున్నా మంచి చేసాడనుకోవాలనే అభిప్రాయం రావాలని పునరుద్ఘాటించారు.. సీఎంఓ,అధికార వర్గాలనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రజలందరికి మంచిచేయాలన్నది తమ లక్ష్యమన్నారు..సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికి కచ్చితంగా లబ్ది అందాలనా న్నరు.ఈ విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని వెల్లడించారు.ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని కల్పిస్తోందన్నారు.ఈ నెల్లోనే ఈబీసీ నేస్తం అమలు చేసా మన్నారు,.ఈ పథకం ద్వారా అగ్రవర్ణ పేదలకు మంచి జరుగుతుందన్నారు,ఈబీసీ పేదమహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. విద్యాదీవెన, విద్యావనతి దీవెన,సున్నా వడ్డీ పథకం,వైఎస్సార్ చేయూత,ఆసరా అన్ని పథకాలు లబ్దిదారులకు అందాలన్నారు.వీటి గురించి అందరికి అవగాహన కలగాలన్నారు,ఈ దిశలో విశేష ప్రచారం జరగాలన్నారు.,.వాస్తవానికి కొన్ని శతాబ్దాలుగా మన చుట్టూ ఉన్న సమాజంలో ప్రజలకు సేవ చేస్తూ కేవలం తమ కష్టాన్ని మాత్రమే నమ్ముకుని పనిచేస్తున్న గొప్ప మనుషుల కోసం ఈ చేదోడు పథకాన్ని ప్రారంభించామన్నారు.అర్హత ఉండి లబ్ధిచేకూరకపోతే ఎవరు కంగారు పడొద్దని గతంలో తాము సూచించామన్నారు..జాబితాలో పేరులేని వారు ఇంకా ఉంటే వార్డు,గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపామన్నారు.వారందరికి అర్హతను అనుసరించి లబ్ధిని అందిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు..అర్హులందరికి ఎలా సాయం అందించాలన్నదే తమ ఆలోచనని వివరించారు.కుల,మతాలు,రాజకీయ పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పథకాలు వర్తింపజేయడంలో ఎక 2డా వివక్ష ఉండదన్నారు.అదే తమ ప్రభుత్వ విధానమని సీఎం జగన్ స్పష్టం చేసారు.పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలను నిరంత ప్రక్రియగా అమలు చేస్తామన్నారు.ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు.ఆయా పథకాల కింద అర్హత ఉండి,లబ్ధి అందని వారికి అధికారులు ఖచ్చితంగా ప్రయోజనాన్ని కలిగించాలన్నారు.ఏ ఒక్క అర్హుడికి లబ్ధి లభించకుంటే అందుకు అధికారులు బాధ్యులవుతారన్నారు.అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టరులు,సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉద్దే శించిన జాయింట్ కలెక్టర్లు పథకాల అమలుపై నిత్య పర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.సమగ్ర నీటిపారుదల అభివృద్ధి పథకంలో భాగంగా పోలవరం విస్తరణ పనులను చేపట్టాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు సీఎం జగన్ తెలిపారు.. రాజకీయాలకతీతంగా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనం అర్హులైన లబ్దిదారులందరికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అందుకే మనం గడప,గడప,జగనన్నకు చెబుదాం.జగపన్న సురక్ష.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను కార్యక్రమాలను నిర్వహించారు.సంక్షేమ కార్యక్రమాల అమలుకు మనం నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నామన్నారు.తనకు ఓటు వేసారా,లేదా అన్నది ముఖ్యం కాదన్నారు.తమ ప్రభుత్వ పనితీరు నచ్చితే.తాము అభివృద్ధికే ప్రాధాన్యతను ఇచ్చినట్లు గుర్తిస్తే వారే తనకు అండగా నిలుస్తారనా న్నరు..ఆయా ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్నప్పటికి లబ్ధిపొందని వారికి వాటి ప్రయోజనాన్ని వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు మంచి జరిగితే ప్రభుతా ్వనికి మేలు జరుగుతుందన్నారు,.

వివిధ ప్రాయోజిత కార్యక్రమాలకు సంబంధించిన పురోగతిని గురించి అధికారుల నుంచి ఆయన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ప్రతి సంక్షేమ పథకం దాదాపుగా నిరంతర ప్రక్రియగా జరుగుతాయి,లబ్దిదారుల ఎంపిక ఎప్పటికప్పుడు జరుగుతుందన్నారు.



## శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రద్దీ తగ్గలేదు. గత కొన్ని వారాలుగా మంగళవారం రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలకు ఆదరణ పెరుగుతుంది. మంగళవారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ఇక మంగళవారం తెలుగుదేశం నాయకులు గన్నవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావ్, చిత్తూరు తెలుగుదేశం నాయకులు గురజాల జగన్మోహన్ ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.కాగా ఓబిసి జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ కుటుంబసమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. మహిమాన్విత రాహు కకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి ప్రోటోకాల్ ఎఇఓ సతీష్ మాలిక్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా స్వామి అమ్మవార్లకు 45 మంది అభిషేకం జరిపించుకున్నారు. కాగా సాయంత్రం ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు 20 జరిగాయి. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన చెంగల్వరాయ స్వామి ఆలయంలో మంగళవారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు జరిపారు.అలాగే రంగుల గోపురం వద్ద వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.ఉదయం నుంచి ఆలయాన్ని చక్కగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు షణ్ముఖుని దర్శించుకున్నారు.

## రాష్ట్రంలోని మూడు డిస్కంలకు పదిలోపు ర్యాంకులు

**విజయవాడ(గన్నవరం), జనవరి 30, ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్రంలోని మూడు డిస్కంలకు దేశవ్యాప్తంగా పదిలోపు ర్యాంకులు సాధించాయని స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎనర్జీ కె.విజయానంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి కేంద్రవిద్యుత్‌శాఖ దేశవ్యాప్తంగా 62 డిస్కంల పనితీరు ఆధారంగా ర్యాంకులు ఇవ్వగా మన రాష్ట్రంలోని మూడు డిస్కంలు మంచి ర్యాంకులు సాధించటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు. రాష్ట్రవ్యాప ్తంగా విద్యుత్ సరఫరా నష్టాలు గతంలో 6.7శాతం ఉండగా ప్రస్తుతం 5.31శాతానికి తగ్గించగలిగామని, మూడు డిస్కంల పరిధిలోనూ 24గంటలు నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను గణనీయంగా తగ్గించటంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వైఫల్యాలను తగ్గించగలిగామన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వినియోగదారుల ఇబ్బందులను వేగవంతంగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ ర్యాంకులు సాధించటానికి కృషిచేసిన డిస్కంల యండిలను అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## మార్టూరు గ్రానైట్ పరిశ్రమల్లో అధికారుల దాడులు

### వైఎస్సార్సీ కక్షసాధింపు ధోరణి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మార్టూరులోని గ్రానైట్ పరిశ్రమలపై మంగళవారం మధ్యాహ్నం అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు..దీంతో అక్కడ ఒకింత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మార్టూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అనుచరులు సంఘటనా స్థలానికి చేరుకుని అధికారుల తీరుపై మండిపడ్డారు.. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతర జిల్లాల అధికారులు రావటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఉద్దేశ్యపూర్వకంగా దాడులు నిర్వహించటం ఏంటని? అధికారులనుద్దేశించి ఎమ్మెల్యే నిలదీశారు.. అందరికీ ఒకే న్యాయం ఉండాలని, కానీ ఇవాళ అధికారులు వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆగ్రహం వెలిబుచ్చారు.. పై అధికారులు చెప్పారని వేధింపులకు గురిచేస్తారా? అంటూ నిలదీశారు. అన్నిపరిశ్రమలపై దాడులు చేయకుండా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయటంలో అంతర్యం ఏంటని నిలదీశారు.. ప్రజలపై, తెదేపా సానుభూతిపరులపై కక్షసాధింపుచర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.. కాగా ఎమ్మెల్యే లేవనెత్తిన ప్రశ్నలపై అధికారులు మిన్నకుండిపోయారు.

## నిన్న ప్రశంసాపత్రం.. నేడు రిమాండ్ పత్రం

- లంచావతారం ఎత్తిన జిల్లా మలేరియా అధికారి
- డిఎంఓ మేరకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎడిఎంఓ



**ఒంగోలు, ప్రభాతవార్త** కింది స్థాయి ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాల్సిన జిల్లా ఉన్నతాధికారి తన కింది స్థాయి సిబ్బంది నుంచే లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సదరు అధికారిణి నాలుగు రోజుల కిందట జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ అధికారిణిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం. ఈ సంఘటనకు పూర్తి వివరాలను ఏసీబీ డీఎస్పీ వల్లూరు శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు..దోర్నాలలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తున్న ఇజ్రాయిల్‌కు 2016-21 ఏడాదికి సంబంధించి పీఆర్సీ బకాయిలు రూ.16,86,103లు రావాల్సి ఉంది. ఈ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జ్యానశ్రీకి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ క్రమంలో రావాల్సిన బకాయిలో 25 శాతం తనకు ఇస్తే బకాయి నిదులు విడుదల చేస్తానని ఆమె చెప్పారు. దీంతో విసిగి వేసారిన ఇజ్రాయిల్ తన బకాయిలు విడుదలతో పాటు ప్రమోషన్ ఇప్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్ విచారణకు స్వీకరించిన హైకోర్టు ఆఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో కదిలిన రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ అంశానికి సంబంధించి వస్తున్న చర్యలపై వెంటనే వివరాలు తెలియజేయాలని డీఎంఓ జ్యానశ్రీని ఆదేశించారు. దీంతో ఆమె మరోసారి ఇజ్రాయిల్ తో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని అకౌంట్లో జమ అయిన తర్వాత తాను 25శాతం చెల్లించాలని మరోసారి స్పష్టం చేశారు. విక్ర యంలో ఈనెల 16వ తేదీ ఇజ్రాయిల్ అకౌంట్లో పీఆర్సీ బకాయి నిధులు జమయ్యాయి. అప్పటి నుండి తనకు రావాల్సిన లంచం గురించి ఆమె తరచూ ఇజ్రాయిల్‌ను అడగడం జరుగుతుండేది.

## టంగుటూరు టోల్‌గేట్ వద్ద రూ.కోటి పట్టివేత

**టంగుటూరు, ప్రభాతవార్త** టంగుటూరు సమీపంలోని జాతీయరహదారిపై ఉన్న టోల్‌గేట్ వద్ద కోటి రూపాయల నగదును పట్టుకున్న ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుకుంది. పోలీసుల కథనం మేరకు చెన్నై నుండి గుంటూరు వెళుతున్న ఇన్నోవా కారును మార్గమధ్యంలోని టోల్‌గేట్ వద్ద పోలీసుల సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీచేయగా కారులో నగదు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు కారును టంగుటూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కారులోని నగదును లెక్కించగా కోటి రూపాయలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నగదును ట్రెజరీలో చెల్లించనున్నట్లు తెలిపారు. కారులోని ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిండగా ఈ నగదును షూటింగ్ నిమిత్తం చెన్నై నుండి గుంటూరుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు.

## 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ నోటిఫికేషన్

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మరో నోటిఫికేషన్ జారీ అయింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొపెసర్ల భర్తీకి చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో మొత్తం 424 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు.ఈ పోస్టులను నేరుగా లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేయనున్నట్లు బోర్డు మెంబర్ కార్యదర్శి మంగళవారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వెల్లడించారు.వీటిలో 169 అసిస్టెంట్ ప్రొపెసర్ల భర్తీకి ఫిబ్రవరి6 విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని డీఎంఈ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్మెంట్ జరుగనందుని తెలిపారు.బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల కోసం ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# రెండోటెస్టుకోసం ప్రాక్టీస్ షురూ!






**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ను ఓటమితో ఆరంభించిన టీమిండియా వచ్చేనెల 2వ తేదీ విశాఖ వేదికగా రెండో టెస్టుకు పోటీపడుతోంది. ఎలాగైనా గెలిచి సిరీస్‌లో బోణీకొట్టేకసితో ఉంది. ఇంగ్లండ్ జట్టుకూడా తొలిమ్యాచ్ తరహాలోనే రెండో టెస్టును గెలిచేందుకు సిద్ధపడుతోంది. బుధవారం నుంచి ప్రాక్టీస్ సెషన్స్‌లో రెండు జట్లు పాల్గొంటున్నాయి. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఇంగ్లండ్‌ను ఓడించడం అంత ఈజీ కాదు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మకు తన అమ్మమ్మ ఇలాకాలో మరోసారి కఠినపరీక్షే ఎదురవుతోంది. కాగాభారత జట్టుకు గట్టిదెబ్బలే తగిలాయి. తొలిటెస్టులో గాయపడిన స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, ఇపుడురెండోటెస్టుకు దూరం అయానయరు. వారిస్థానంలోసర్ఫరాజ్‌ఖాన్, సౌరబ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపికచేసింది. ఇక రాహుల్‌స్థానంలో రజత్‌పాటిదార్ అరంగేట్రంచేస్తున్నాడు. రజిత్ లేదా సర్ఫరాజ్‌ఖాన్‌లలో ఎవరో ఒకరు టెస్టుక్రికెట్ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది. వీరిదనదరూ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. మేనేజ్‌మెంట్‌మాత్రం పాటిదార్‌వైపే మొగ్గచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక తొలిటెస్టులో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లిలేని లోటు స్పష్టంగా కనిపించింది.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకడుతున్నపుడు కోహ్లి వంటి ఆటగాడు జట్టులో ఉండేపరిస్థితి మరోవిధంగా ఉండేది. వ్యక్తిగత కారణాలతో విరాట్‌రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడు.సిరీస్‌మొత్తానికి కూడా కోహ్లి దూరం అవుతాడన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్లపైనే ఉన్నాయి. తొలిటెస్టులో విఫలం అయిన వీరు వైజాగ్ టెస్టులో అయినా తిరిగి ఫామ్‌లోకి వసానతరని ఆశిస్తున్నారు. ఇక విశాఖ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడినడ ఎసిఎ విడిసిఎ నరకికెట్‌స్టేడియంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో టీమిండియాకు ఓటమి లేదు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ భారత్‌ఘన విజయం సాధించింది. 2016లో జరిగిన ఇంగ్లండ్ మానయచ్‌లో భారత్ 246 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అలాగే 2019లతో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లోనూ 203 పరుగులుతేడాతో టీమిండియా భారీ విజయంతో నిలిచింది.



# ఆల్‌రౌండర్‌కు డీఎస్పీఉద్యోగం

## రూ.3 కోట్ల నగదు పురస్కారం

**లక్నో:** భారత మహిళల క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్ దీప్తిశర్మకు అరుదైన గౌరవం దకినకంది. 26 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్‌కు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం డీఎస్పీ హోదాను కల్పించింది. గత కొంతకాలంగా జట్టులో నిలకడగా రాణిస్తున్న దీప్తి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా (అవధ్‌పురి)కి చెందిన అమ్మాయి. తాజాగా లక్నోలో జరిగిన ఓకార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ దీప్తికి డీఎస్పీ నియామక పత్రంతోపాటు రూ.3 కోట్ల నగదు బహుమానం కూడా అందించారు. గత ఏడాది ముగిసిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలవడంతోపాటు 2022లో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం సాధించిన భారత జట్టులో దీప్తి సభ్యురాలిగాఉంది. ఈ సందర్భంగా దీప్తి హర్షం వ్యక్తంచేసింది. ఈమేరకు ట్వీట్‌చేస్తూ యుపిసీఎం నుంచి పురస్కారాలు అందుకుంటున్న ఫోటోలను షేర్‌చేసింది. 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దీప్తి ఇప్పటివరకూ 194 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు తీసింది.

# వీక్షకుల నుంచి ఎన్నో వెకిలి వేధింపులు!

## చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్

**ముంబయి:** భారత చెస్‌ప్లేయర్ తనకు ఎదురవుతున్న వేధింపులపై పెదవి విప్పారు. ఇటీవలజ రిగిన టోర్నమెంట్‌లో కొందరు వీక్షకులనుంచి తాను చేదు అనుభవం ఎదుర్కొన్నట్లు భారత చెస్‌ప్లేయర్ దివ్యా దేశ్‌ముఖ్ పేరొనకంది. నెదర్లాండ్స్‌లోజరిగిన టాటాస్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దివ్య తాను ఎదురొనకన్న అనుభవాన్ని ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. ఎప్పటినుంచో చెప్పాలని అనుకుంటున్నానని, నా టోర్నీ ముగిసేవరకూ వేచి ఉన్నానని అన్నది.క్రీడాకారి ణులతో వీక్షకకులు ఎలా వ్యవహరిస్తారో తాను గమనించానని, వారు ఆటమీదకంటే నాకురులు దుస్తులు,యాస వంటి అనవసర విషయాలేపట్టించుకుంటున్నారని తెలిపింది. క్రీడల్లో సామర్థ్యంతో సంబంధం లేకుండా తమపై ఒక అభిప్రాయానికివస్తుంటారని అలాంటివారి తీరుబాధించిందని ఆమె అన్నారు. అలాగే పురుషులతోపాటు మహిళలకు కూడా క్రీడల్లో సమాన హోదా దక్కాలని ఆశించారు. 18 ఏళ్ల దివ్య గత ఏడాది ఆసియా మహిళల చెస్‌ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. ఇటీవల జరిగిన టాటా స్టీల్‌మాస్టర్స్ 4.5 స్కోర్‌తో 12వ ర్యాంకుతో దివ్య ఆటను ముగించింది.




# ఐసిసి చీఫ్ పదవిపై జైషా నజర్!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌నియంత్రణమండలి కార్యదర్శిగా ఉన్న జైషా త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా ఎన్నికవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషాకు ఐసిసి ఛైర్మన్‌పదవి వరించబోతున్నదని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ఏడాది నవంబరులో ఐసిసి ఛైర్మన్‌గా జైషా బాధ్యతలుచేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకు గ్రౌండ్‌వర్క్ కూడా చకచకా ముగించినట్లు సమాచారం. ఈ వాదనలకు మరింత బలంచేకూర్చేలా ఆతడు త్వరలోనే రెండు కీలకపదవులకు రాజీనామాచేస్తున్నారు. జైషా ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శితోపాటు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్నారు. త్వరలోనే ఎసిసి వార్షిక సమావేశాలు ఇండోనేసియాలోనిబాలీలో జరగాల్సి ఉంది. ఈసమావేశాల్లోనే జైషా తన నిర్ణయాన్ని ప్రకటించే ఛాన్స్ ఉంది. ఎసిసి అధనయక్షుడి పదవీకాలం రెండేళ్లుకాగాప్రస్తుతం జైషా రెండో సంవత్సరంలో ఉన్నారు. ఇక 2019లో బిసిసిఐ సెక్రటరీగా ఎన్నికైన జైషా భారతక్రికెట్ బోర్డుకు కర్త, కర్మ, నరకియగా వ్యవహరిస్తున్నాడు.

# డేవిస్‌కప్ భారత్‌జట్టుకు పాక్‌లో భారీ భద్రత!

**కరాచి:** పాకిస్థాన్‌లో 60 ఏళ్ల తర్వాతపర్యటిస్తున్న భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాక్‌ప్రభుత్వం భారీ భద్రత కల్పిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వాధినేతకు ఇచ్చే ఐదంచెల భద్రతను భారత జట్టుకు అందిస్తోంది. ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సి ఉన్న డేవిస్ టెన్నిస్ వరల్డ్‌కప్‌గ్రూప్‌ప్లే ఆఫ్ టైలోభాగంగా భారత్ పాకిస్థాన్‌కువెళ్లింది. భద్రతా కారణాల రీత్యా భారత ఆటగాళ్లు అధికారులు పాక్ వెళ్లడానికి సందేహించినా తర్వాత పాకిస్థాన్ టెన్నిస్ ఫెడరేషన్ ఇచ్చిన హామీతో భారత జట్టు దాయాది దేశంలో పరనయటిస్తోంది. భారత డేవిస్‌కప్ టీమ్ చివరిసారిగా 1964లో పాకిస్థాన్‌లో ఆడింది. తర్వాత పాక్‌కు భారత్‌జట్టు వెళ్లడం ఇదే తొలిసారి కావడంతో డేవిస్‌కప్ టెన్నిస్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఐదుగురు ఆటగాళ్లు, ఇద్దరు ఫిజియోలు ఐటా అధికారులు ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నారు. ప్రయాణంలో భారత్‌జట్టుకు ఎస్కార్ట్ వాహనాలు, హోటల్స్‌లో వారికి వివిఐపి ఆతిథ్యం దక్కుతోంది. మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఇస్లామాబాద్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలుచేస్తున్నారు. ఇస్లామాబాద్‌లోపదివేల సీసీ కెమేరాలతో నగరం నిఘా నీడిలో ఉంది. పిటిఎఫ్ కారనయదర్శి కల్నల్ గుల్ రెహ్మాన్ మాట్లాడుతూ 60 ఏళ్ల తర్వాత భారత డేవిస్‌కప్‌జట్టు పాక్‌లో ఆడుతోందని, భారత జట్టుకు మేం ఐదంచెల భద్రత కల్పిస్తున్నామని ఇస్లామాబాద్ అంత సేఫెస్ట్ సిటీ మరోటి లేదని, ఇప్పటికే ఇక్కడ ఎన్నికల హడావిడి మొదలయిందని, ఎన్నికల క్రమంలో ఇప్పటికే భద్రత పెరిగిందని, టెన్నిస్‌జట్టుకు భద్రతపరంగా రాజీపడేన ప్రసక్తేలేదన్నారు. ఈ టూర్ సక్సెస్ అయితే తర్వాతభారత క్రికెట్ జట్టు కూడా పాకిస్థాన్‌లోపర్యటిస్తే చాలా సంతోషిస్తానని టోర్నీలో పాక్ తరపున ఆడుతున్న అకీల్ ఖాన్, ఐసమ్ ఉల్ హాక్‌లు పేర్కొన్నారు.

# మయాంక్ అగర్వాల్‌కు అస్వస్థత

## అగర్తలా ఆసుపత్రిలో చికిత్స




**అగర్తలా:** టీమిండియా క్రికెటర్ కర్ణాటక జట్టు రంజీ సారథి మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అగర్తలాలో త్రిపురతో ముగిసిన మ్యాచ్‌లో గెలిచిన అనంతరం కర్ణాటక జట్టు సూరత్‌కు పయనం అయింది. విమానంలో కర్ణాటక జట్టుతో ఉన్న అగర్వాల్ నోటి గొంతుతో మంటతో ఇబ్బందిపడ్డాడఉవ. దీనితో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అగర్వాల్‌వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. కలుషిత నీటిని తాగడం వల్లే ఆతడు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన కర్ణాటక గోవాతోపాటు త్రిపురపైనా గెలిచింది. అంతకుముందు గుజరాత్‌తో ఓడినా పంజాబ్‌తో మ్యాచ్‌డ్రా అయింది. త్రిపురతో ముగిసిన తర్వాతరైల్వేస్‌తో ఆడేందుకు సూరత్‌కు బయలుదేరింది విమానంలో ఉండగానే పలు సార్లు మయాంక్ వాంతిచేసుకున్నాడు. అదేసమయంలో ఆతడు తనకు నోరు, గొంతులోమంటగా ఉందని టీమ్‌మేనేజ్‌మెంట్‌కు చెప్పడంతో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. త్రిపుర క్రికెట్ అసోసియేషన్‌ప్రతినిధి మాట్లాడుతూ కర్ణాటక జట్టు సూరత్‌కు వెళ్లిందని, అదేసమయంలో అగర్వాల్ తనకు గొంతులో మంటగా ఉందని చెప్పాడు. వెంటనే విమానం దించి అగర్తలాలోని ఒక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం వైద్యులపర్యవేక్షణలో ఉన్నాడు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు! స్మాల్‌క్యాప్ అప్..మిడ్‌క్యాప్ డౌన్..

**ముంబయి, జనవరి 30:** స్టాక్ మార్కెట్లలో ఒడుదొడుకులు పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 802 పాయింట్లు క్షీణిస్తే, నిఫ్టీ 21,550 పాయింట్ల దిగువనే ముగిసింది. కీలక ఈక్విటీ సూచీలు మంగళవారం చెప్పుకోదగిన నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ మాత్రం 21,550 స్థాయి దిగువన స్థిరపడింది. ఒకదశలో 21,813.05 పాయింట్లకు చేరింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 801.67 పాయింట్లు క్షీణించి 71,139.90 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచి 215.50 పాయింట్లు క్షీణించి 21,522.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.53శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం పెరిగాయి. మార్కెట్లలో మొత్తం ఈ విభాగం కొంత సానుకూలంగా నడిచింది. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి సమీపభవిష్యత్తులో కొలమానాన్ని ప్రకటించింది. 3.65శాతం నుంచి 16.25 శాతానికి చేరుతుందని తేల్చింది. వివిధ విభాగ సూచీలపరంగా చూస్తే నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 0.96 శాతం పెరిగింది. మీడియా సూచి కూడా 0.41 శాతం, రియాల్టీ సూచి 0.38శాతం పెరిగాయి. ఇక నిఫ్టీలో వినియోగరంగ సూచి 1.16శాతం, ఎఫ్‌ఎంసిజి సూచి 1.02శాతం, ఫార్మాసూచి 0.87శాతం క్షీణించాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.11గా నడిచింది. అంతకుముందుసెషన్‌లో 83.16లుగా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు నాటికి సూచీతే 0.50శాతం పెరిగి 62,500గా ఉంది. అమెరికా డాలర్‌సూచి 0.13శాతం క్షీణించింది. అమెరికాలో పదేళ్ల బాండ్ల సూచీ రాబడులు కూడా 0.86శాతం క్షీణించి 4.057గా నమోదయ్యాయి. ఇక కమోడిటీల పరంగా చూస్తే బ్రెంట్ ముడి చమురు మూడు సెంట్లు తగ్గింది. బ్యారెల్‌కు 82.37 డాలర్లుగా నడించింది. యూరోపియన్ మార్కెట్లు కొంత సానుకూలంగానే ఉన్నా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల పెంపు నిర్ణయాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. అమెరికా స్టాక్స్ కూడా కొంతమేర పెరిగాయి. ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లతోపాటు మెగా కాప్ రాబడుల ఫలితాలు, అమెరికా ఆర్థిక గణాంకాలే ఇందుకు కీలకం అయ్యాయి.



# 11% పెరిగిన రెడ్డీస్ నికర లాభం




**హైదరాబాద్, జనవరి 30:** డా.రెడ్డీస్ ల్యాబ్స్ మూడో త్రైమాసికంలో నికరలాభం 11శాతం పెరిగి 1381 కోట్లకు చేరినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే లాభాలు చేకూరినట్లు తెలుస్తోంది. ఔషధ తయారీ కంపెనీ నికరలాభం డిసెంబరు చివరి నాటికి త్రైమాసికంలో పెరగడం కేవలం కంపెనీ అనుసరించిన వ్యూహాల వల్లనేనని తెలుస్తోంది. నిపుణుల సర్వేలో కంపెనీకి 1313 కోట్లు మాత్రమే లాభాలు వస్తాయన్న అంచనాలను తల్లకిందులు చేసింది. రాబడులు ఏడుశాతం పెరిగి రూ.7237 కోట్లకు చేరాయి. సర్వేల్లో అయితే రూ.6982కోట్లు మాత్రమే వస్తాయని చెపితే అంతకుమించి నమోదుచేసింది. కంపెనీ పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు రూ.2034 కోట్లుగా ఉంటాయని, నాలుగుశాతం పెరిగినట్లు వెల్లడించింది. అదే కొన్ని సంస్థల అంచనాల ప్రకారం చూస్తే రూ.1984 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఇక మార్జిన్ కూడా 28.1శాతం నుంచి 28.7 శాతానికి పెరిగింది. మార్కెట్ అంచనాల ప్రకారం 28.4శాతంగా మాత్రమే ఉంది. రెడ్డిల్యాబ్స్ కంపెనీ షేర్లు బిఎస్ఇలో 0.03శాతం పెరిగి 5845.75 రూపాయలుగా కొనసాగాయి. బెంచ్ మార్క్ సెన్సెక్స్‌లో 1.11శాతం క్షీణత నమోదయింది.

# 2జి,3జి నిలిపివేయాలని కేంద్రంపై ఒత్తిళ్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** దేశంలో 5జి టెలికం సేవలు ప్రారంభమైనప్పటికీ, 2జి, 3జి సర్వీసులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌పై పనిచేసే ఫీచర్ ఫోన్లను వినియోగించే వారి సంఖ్య కోట్లలోనే ఉంటుంది. దేశీయంగా 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో 2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేయాలని జియో, వొడాఫోన్ ఐడియా తాజాగా ప్రతిపాదించాయి. ప్రభుత్వమే ఇందుకు విధానపరమైన నిర్ణయం తీసుకోవాలంటూ ట్రాయ్‌కు తెలియచేశాయి. దేశంలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చి యేడాది దాటింది. జియో, ఎయిర్‌టెల్ 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడా ఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను ప్రారంభించే విషయంలో ఇంకా ముందడుగు వేయలేదు. బిఎస్ఎన్ఎల్ ఈ విషయంలో చాలా దూరంలో ఉంది. తాజాగా టెలికం నియంత్రన్ సంస్థ ట్రాయ్, 5జి ఎకోసిస్టమ్‌కు మారేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంప్రదింపుల పత్రాన్ని జారీచేసింది. దీనిపై జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. 2జి/3జి సేవలను పూర్తిగా మూసివేయాలని ఇందుకోసం ప్రభుత్వమే విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని జియో ట్రాయ్‌కు తెలిపింది. అప్పుడు 4జి,5జి సర్వీసులకు వినియోగదారులుప మారతారని అభిప్రాయం వ్యక్తం చేసింది. అనవసర నెట్‌వర్క్ వినియోగ భారమూ తగ్గుతుందని పేర్కొంది. దేశంలో 4జి, 5జి అందుబాటులో ఉన్నా, ఇప్పటికీ పాతకాలపు టెక్నాలజీ అయిన 2జి నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తోందని తెలిపింది. ఇది 5జి వృద్ధికి విఘాతమని అభిప్రాయపడింది. ఎయిర్‌టెల్ మాత్రం దీనిపై తన స్పందనను తెలియచేయలేదు. వయోవృద్ధులు, పేదలు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. వీరంతా 4జి లేదా 5జికి మారాలంటే అందుకు తగిన హ్యాండ్ సెట్ కొనుగోలు చేయాలి. ఇందుకోసం కనీసం బడ్జెట్ రూ.5 వేలపైనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే 2జి, 3జి సర్వీసుల మూసివేత సాధ్యమవుతుంది. దీనికి పరిష్కారాన్నీ వొడాఫోన్ తన అభిప్రాయంలో భాగంగా తెలియచేసింది. హ్యాడ్ సెట్ కొనుగోలుకు రాయితీ ఇవ్వాలని ప్రతిపాదించింది. అప్పుడే కొత్త టెక్నాలజీని అందుకోవడం సాధ్యమవుతుందని తెలిపింది. రాయితీ కోసం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ అండ్‌ను వినియోగించాలని కోరింది. ప్రస్తుతం రూ.77,133 కోట్ల మేర యూఎస్ఓఎఫ్ కార్పస్ ఉంది.



# బజాజ్ ఫిన్‌సెర్వ్ నికరలాభం రూ.2158 కోట్లు




**ముంబై, జనవరి 30:** బజాజ్ ఫిన్‌సెర్వ్ మూడో త్రైమాసికంలో 22శాతం నికరలాభాలను పెంచుకోగలిగింది. డిసెంబరు చివరినాటికి ముగిసే మూడునెలల కాలానికిగాను 2158 కోట్ల నికరలాభం ఆర్జించింది. విభిన్నరంగాలకు ఆర్థికసేవలు విస్తరించిన ఈ గ్రూప్ ఏడాది క్రితం ఇదే కాలంలో 1782 కోట్లు ఆర్జించింది. కంపెనీ మొత్తం రాబడులు 29,038 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది ఇదే కాలంలో 21,755 కోట్ల నుంచి గణనీయంగా పెరిగినట్లు బజాజ్ ఫిన్‌సెర్వ్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక త్రైమాసికంలో వడ్డీ రాబడులు కూడా 10,430 కోట్ల నుంచి 13,922 కోట్లకు పెరిగాయి. కంపెనీ మొత్తం ఖర్చులు కూడా 23,609 కోట్లకు పెరిగాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ అనుబంధ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ కంపెనీ వాటాదారుల లాభాలు రూ.108 కోట్లుగా అంచనా వేసింది. అంతకుముందున్న రూ.81 కోట్ల నుంచి 33శాతం పెంచుకోగలిగింది. భీమాయేతర విభాగం బజాజ్ అలయంజ్ జనరల్ బీమా నికరలాభం రూ.281 కోట్ల వద్దనే ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.278 కోట్లు కాగా స్వల్పంగా పెరిగింది.

## వాణిజ్యం

# ట్రాయ్ ఛైర్మన్‌గా రైల్వే బోర్డు మాజీ చీఫ్

**న్యూఢిల్లీ, జనవరి 30:** టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఛైర్మన్‌గా అనిల్ కుమార్ లాహోటీ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఇంతకు ముందు భారతీయ రైల్వే బోర్డు చీఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. పిడి వాఘేలా పదవీ కాలం ముగియడంతో గత నాలుగు నెలలుగా ట్రాయ్ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఈ నియామకం జరిగింది. 65 యేళ్ల వయసు వచ్చేవరకు, లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అనిల్ కుమార్ లాహోటీ ట్రాయ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. అనిల్ కుమార్ నియామకంపై ఇండస్ట్రీస్ బాడీ సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ హర్షం వ్యక్తం చేశారు. దేశీయ టెలికం రంగం వృద్ధికి ఇలాంటి అనుభవమైన వ్యక్తుల మార్గదర్శకం అవసరమన్నారు.

# అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ లిస్టింగ్ ర్యాలీ..

**ముంబై, జనవరి 30:** అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ ఐపిఒ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు ఏకంగా 121 శాతం ప్రీమియం రేటు రూ.310 వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడింది. దీనికి తోడు జాబితా అయిన కొద్దిసేపటికే స్టాక్ రూ.320 స్థాయికి పెరిగింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన పెట్టుబడిదారులు ఒక్కో షేరుపై రూ.180 లాభాన్ని తొలిరోజే అందుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంలో మునిగిపోయారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో షేర్ ప్రైస్ బ్యాండ్ రేటును రూ.133–140గా నిర్ణయించింది. జనవరి 19న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైన ఐపిఒ జనవరి 24న క్లోజ్ చేయబడింది. కంపెనీ ఈ ఐపిఒ నుంచి రూ.60.16 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 41.37లక్షల తాజా ఈక్విటీ షేర్లతో పాటు 1.6 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో పెట్టుబడిదారులకు విక్రయించింది. కంపెనీఐపిఒలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులకోసం లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన పెట్టుబడిదారులు కనీసం పెట్టుబడిగా రూ.1.40 లక్షలు పెట్టుబడిగాపెట్టారు. అదే సమయంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.16.69 కోట్లను సమీకరించింది.

# అదానీ టోటల్‌గ్యాస్ నికరలాభం వృద్ధి




**ముంబై, జనవరి 30:** అదానీ గ్రూప్‌లోని అదానీ టోటల్ గ్యాస్ నికరలాభం 17.61శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో రాబడులు కూడా అంచనాలను అధిగమించాయి. లాభాలు 176.64కోట్లకు నమోదు అయ్యాయి. గతఏడాది ఇదేకాలంలో 150.19 కోట్లుగా ఉంది. రాబడులు 4.9శాతం పెరిగి రూ.1156.1 కోట్లుగా నమోదయ్యాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న నిర్వహణ లాభాలు 25.3శాతం పెరిగి రూ.288 కోట్లకు పెరిగాయి. మార్జిన్ సైతం 411 బేసిస్‌పాయింట్లు పెరిగింది. 20.79 శాతం నుంచి 24.91శాతంగా నమోదయింది. నికరలాభం 17.61శాతం పెరిగి రూ.176.64 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఎక్ఛేంజీలకు నివేదిచ్చింది. కంపెనీ మొత్తం సిఎన్జీ స్టేషన్లు 505కి పెంచింది. కొత్తగా 45 సిఎన్జీ స్టేషన్లను ప్రారంభించింది. మొత్తం పిఎన్‌జి హోం కస్టమర్లు 7.79 లక్షలకు పెరిగారు. కొత్తగా 74,501 డొమెస్టిక్ కనెక్షన్లు వచ్చాయి. పారిశ్రామిక కమర్షియల్ పిఎన్జీ కనెక్షన్లు 8071 కోట్లకు పెరిగాయి. కొత్తగా 636 మంది కస్టమర్లు వచ్చినట్లు కంపెనీ వివరించింది. సిఎన్‌జి, పిఎన్‌జి సమిష్టిగా 13శాతం పెరిగి రోజుకు 633 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు పెరిగినట్లు తేలింది. కంపెనీ ఇప్పటివరకూ 11,712 అంగుళాల నిడివి ఉన్న కిలో మీటర్ల ఉక్కుపైపులైన్‌నిర్మాణం పూర్తిచేసింది. అదానీ టోటల్‌గ్యాస్ ఎక్ఛేంజీల్లో 0.94శాతం దిగువన ముగిసాయి. అంతకుముందు బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1.16 శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.